SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303468

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర పత్రిక వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
సంవత్సర చందా	20-80	26-00
అర్ధ సంవత్సరం	10-40	13-00
మూడు నెలలకు	5-20	6-50
విడి ప్రతి	0-40	

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం *** విజయవాడ శనివారం 14—11—1970 Regd. H. No. 506 THE ANDHRA PAIRIKA సంపుట 57 సంచిక 220 6 పుటలు 12 పైసలు

కొత్త కాంగ్రెస్‌తో విలీనానికి సంస్థా కాంగ్రెస్ చొరవతీసుకోదు

అధ్యక్షులు నిజలింగప్ప ప్రకటన

ప్రధాని వైఖరి మారనిదే ప్రయోజనంలేదని స్పష్టీకరణ: వింగతా ప్రజాస్వామ్య పక్షాలమధ్య సహకారాన్ని పటిష్టంచేయడానికికృషి

న్యూఢిల్లీ, నవంబరు 13:

కొత్త కాంగ్రెస్‌తో మళ్ళీ విలీనానికి తమపార్టీ చొరవ తీసుకొనే అవకాశాన్ని సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు త్రోసిపుచ్చారు.

ప్రధాని మంత్రి ప్రస్తుత వైఖరి మారేవరకు పక్షాల విషయంలో తాము ఆతురత చెందడంలేదని శ్రీ నిజలింగప్ప అన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో సంస్థా కాంగ్రెస్ సభ్యులు కొందరు సమైక్యత విషయమై చేసిన విజ్ఞప్తులపై వ్యాఖ్యానించవలసిందిగా విలేఖరులు కోరగా, శ్రీ నిజలింగప్ప పైవిధంగా చెప్పారు.

ప్రజాస్వామ్య వ్యతిరేకులు, కమ్యూనిస్టులతో కూడా ఎలాంటి పొత్తు వుండదని ఆయన స్పష్టం చేశారు.

అయితే ప్రధాని శ్రీమతి గాంధి తాను ఇంత వరకు చెపిన పనులకు వివరాలు వ్యక్తపరచి, తన మొత్తం రాజకీయ విధానాన్ని మార్చుకుంటే శ్రీమతి గాంధిని, పార్టీనుంచి వెళ్లిపోయిన ఇతరులను తిరిగి పార్టీలో చేర్చుకొనే విషయం తాను పరిశీలించగలనని ఆయన చెప్పారు.

ఇప్పుడు పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నవారు చిత్తశుద్ధి కలవారని, కాంగ్రెస్ చరిత్ర, విశిష్టత దృష్ట్యా అంతా సమైక్యంతో మెలగాలని భావించేవారని ఆయన అన్నారు.

సంస్థా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానంతరం శ్రీ నిజలింగప్ప విలేఖరులను కలుసుకున్నారు. లక్నోలో వచ్చే నెలలో జరిగే ఎ. ఐ. సి. సి. రాజకీయ, ఆర్థిక తీర్మానాల ముసాయిదాలు తయారు చేసేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీకి మార్గదర్శక సూత్రాలు కార్యవర్గం నిర్దేశించింది. ఈ ముసాయిదాలు పరిశీలనకు డిసెంబర్ 3వ తేదీన కార్యవర్గం మళ్లీ ఇక్కడ సమావేశమవుతుంది.

ప్రజాస్వామ్యానికీర్పడినవాలుమునపక్షార్థంగా ఎదుర్కొనడానికి అన్ని ప్రజాస్వామ్య పక్షాలు సమైక్యకార్యాచరణకుగరిష్ఠ స్థాయిలోఅవగాహన కుదుర్చుకోవాలని కార్యవర్గం విస్తృత తీర్మానించిందని ఆయన వివరించారు. సంస్థా కాంగ్రెస్, జనసంఘ, స్వతంత్ర, బి.కె.డి., ఎస్.ఎస్.పి.ల మధ్య ఈవరకే నెలకొన్న సహకారం కొనసాగగలదని, దానిని పటిష్టం చేయడానికి చర్యలు తీసుకునేందుకు తనకు అధికారం ఇవ్వబడిందని నిజలింగప్ప చెప్పారు. పి. ఎస్. పి, శోషిత దళ్‌లు కూడా చేరగలవని భావించబడుతున్నదని, అయితే కమ్యూనిస్టులతో తమకు ఎలాంటి పొత్తు వుండబోదని ఆయన స్పష్టం చేశారు.

మార్క్సిస్ట్ పార్టీని దేశీయ సంస్థగానే మీ పార్టీ భావిస్తున్నదా అని ప్రశ్నించగా, ఇది కొందరి దేశమాత్రమేనని ఆయన బదులు చెప్పారు.

స్వతంత్ర పార్టీ పరిమితమైన పొత్తును కోరుతున్న విషయాన్ని గురించి ప్రశ్నించగా, ప్రస్తుత తరుణంలో తాను దానిపై ఏమీ చెప్పదలచుకోలేదని, స్వతంత్రపార్టీ అధ్యక్షుడు మసానీతో తాను చర్చలు జరపగలనని నిజలింగప్ప చెప్పారు.

కేంద్రంలో వున్న ఈ కమ్యూనిస్టు అనుకూల ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం తమ ప్రయత్నమని ఆయన ప్రకటించారు.

స్వతంత్ర, జనసంఘాలతో పొత్తును వ్యతిరేకిస్తూ ఎ. ఐ. సి. సి. అధికార తీర్మానాలు ప్రవేశపెట్టిన శ్రీ మసుభాయ్‌షా, తదితరులను ఆయన విమర్శించారు. వారు పత్రికల వారిని కలుసుకొని, కార్యవర్గ సమావేశం జరిగే తరుణంలో ఈ తీర్మానాలు విడుదల చేయడం దురదృష్టకరమని, కార్యవర్గంలోఎవరూవారిచర్యను సమర్థించలేదని, ప్రధాని, ఆమె మిత్రులు మాత్రమే దీనికి సంతోషించి వుంటారని ఆయన అన్నారు.

కొన్ని పార్టీలతో ఎన్నికల సర్దుబాట్ల విషయంలో ప్రత్యేకమైన యుబ్బందులు గల రాష్ట్రాల విషయంలో పార్లమెంటరీ బోర్డు తగుసర్దుబాట్లు చేయగలదని శ్రీ నిజలింగప్ప హామీ ఇచ్చారు.

మహారాష్ట్రలో ఎన్నికలు:

అతి తక్కువ సంఖ్యలో ఉద్యోగుల హాజరు

బొంబాయి నగరంలో పాల సరఫరాకు అంతరాయం

బొంబాయి, నవంబరు 13 : మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెలో నేడు మూడవ రోజున రాష్ట్ర సచివాలయంలోను, తదితర ప్రభుత్వ కార్యాలయాలలోను బహు తక్కువ సంఖ్యలో ఉద్యోగులు హాజరైనారు.

దీని వలన ప్రభుత్వ కార్యాలయాలలో పని దెబ్బతిన్నది. ప్రభుత్వ సరఫరా కేంద్రాల నుండి పాలు సరిగా కాలేదు. అయితే నేడు 80 శాతం సరఫరా జరిగినట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

పర్సులు మొదలైన సిబ్బంది పనులలోకి రాకపోవటంచేత ప్రభుత్వ వైద్యాలయాలు సరిగా పని చేయటం లేదు. అత్యవసర కేసులనే మాన్పుతున్నారు. విద్యార్థి సర్పులు, వైద్య విద్యార్థుల సహకారంతోఆస్పత్రులు నడుస్తున్నాయి.

విద్యా సంస్థలలో విరాళాలు వసూలు, డిటెన్షను రద్దుపరచాలి

కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెస్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

నూజివీడు, నవంబరు 13 : విద్యా సంస్థలలో విరాళాల పద్ధతిని, డిటెన్షన్ పద్ధతిని రద్దు చేయాలనికృష్ణాజిల్లావిద్యార్థి కాంగ్రెసు మహాసభ నేడిక్కడ ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ మహాసభకు శాసన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. వెంకట్రావు స్వాగతం పలికి మహాసభ చివరలో తీర్మానాలు ప్రతిపాదించారు.

విద్యార్థి కాంగ్రెసుకు కొత్త కాంగ్రెసు సరైన గుర్తింపు ఇవ్వాలని, పి. పి. సి.లలో, ఎ. ఐ. సి. సి. లో 10 శాతం సభ్యత్వాలను విద్యార్థులకు కేటాయించాలని, 1972 ఎన్నికలలో 10 శాతం సీట్లను విద్యార్థులకు కేటాయించాలని, ఈ మహాసభ తీర్మానించింది.

విద్యార్థులను సమీకృతం చేయడానికి పి. పి. సి. ఒక కార్యదర్శిని నియమించాలని, విశ్వవిద్యాలయాల నిర్వహణలో విద్యార్థులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని ఈ మహాసభ కోరింది.

జిల్లా అంతటి నుంచీ 300 మంది ప్రతినిధులు (కళాశాలల విద్యార్థులు) ఈ మహాసభకు హాజరయ్యారు.

సహకార శాఖా మంత్రి శ్రీ అవిగాని భగవంతరావు సభను ప్రారంభిస్తూ, దేశ, కాల పరిస్థితులను బట్టి, పెద్దల ఆలోచన బట్టి విద్యార్థిలోకం పడుచువారిని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలలో విద్యార్థుల క్రియాశీలకంగా పాల్గొనడం వ్యక్తిగతంగా తనకు ఇష్టం లేదన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం మాట్లాడుతూ విద్యార్థులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలనేది మా ఉద్దేశ్యం కాదన్నాడు. అయితే భవిష్యత్తు అంతా యువకులది కాబట్టి ఈ దేశం పరిస్థితులను కనిపెట్టుకొని మాత్రం వ్యవహరించాలి. అవసరమైతే దేశం కోసం త్యాగం చెయాలి. మీ సమస్యలను పరిష్కరించడానికి మేము సాయశక్తులా కృషి చేస్తామని శ్రీ కాకాని చెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ భాస్కరరావు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులలో విద్యార్థి లోకంనిర్వహించవలసినపాత్రఎంతోఉన్నదిన్నారు.

వేదికపై శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, శ్రీ చెరుకూరి కుటుంబరావు (మాజీమంత్రి సమితి అధ్యక్షులు) శ్రీ ఎలమంచిలి రామమోహనరావు (పేడూరు సర్పంచ్) శ్రీ ఎనుమోలు వెంకట్రావు ఎం. ఎల్. ఏ. ఆసీనులైనారు.

కృష్ణా జిల్లా విద్యార్థి కాంగ్రెసు నాయకుడు శ్రీ పి. కృష్ణారావు స్వాగతం పలికారు.

జాతీయ పతాకాన్ని శ్రీ కాకాని వెంకటరత్నం ఆవిష్కరించారు.

—:o:—

మంగినపూడి రేవులో లక్షమంది సముద్ర స్నానం

బందరు, నవంబరు 13 : నేడు కార్తీక పౌర్ణమినాడు సముద్రస్నానాలకునుమారులక్షకుపైగా యాత్రికులు పాల్గొన్నారు. వందలాదివాహనములతో మంచి రద్దీగా ఉంది. పోలీసులు బందోబస్తు చేసినా కొన్ని సంఘటనలు, చిల్లర దొంగతనాలు జరిగినట్లు యాత్రికులు చెప్పుకొంటున్నారు. మంగినపూడి సముద్ర తీరం యిసుక వేస్తే రాలని జనసమూహంతో ఉంది.

:స్వ.వి.

ప్రత్యేకాకర్షణ

ఈ వారం ఆంధ్ర పత్రిక సారస్వతానుబంధంలో

ఆంధ్రుల విశిష్ట నృత్య కళ వ్యాసం

చదవండి

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం

మహారాష్ట్ర కొత్త కాంగ్రెస్ విజ్ఞప్తి

బొంబాయి, నవంబరు 13 : 14 సంవత్సరాలనుండి పరిష్కారం కాకుండావున్న మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే పరిష్కరింపబడాలని మహారాష్ట్ర ప్రదేశ్ కొత్త కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది.

మూడు గంటలపేపు కార్యవర్గంవారు ఈ సమస్యపై చర్చ జరిపిన తరువాత ఈ తీర్మానాన్ని ఆమోదించారు. పార్లమెంటు అత్యున్నత సంస్థ కాబట్టి ఈ సమస్యపై తుది నిర్ణయం చేసే బాధ్యత పార్లమెంటుకే వదలి వేయాలని తీర్మానంలో కోరారు.

మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు వివాదానికి త్వరలో పరిష్కారం సాధించాలని ఈ తీర్మానంలో కోరారు. మహారాష్ట్ర వాదాన్ని కేంద్ర నాయకత్వానికి నివేదించటానికి మహారాష్ట్ర కొత్త కాంగ్రెసు అధ్యక్షునికీ, ముఖ్యమంత్రికీ అధికారం యిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె గురించి కార్యవర్గం చర్చ జరుపలేదు.

అంతకు ముందు, ఈ సమావేశం జరిగే తిలక్ భవన్ ఎదుట మహారాష్ట్ర ఏకీకరణ సమితికి చెందిన రెండు వర్గాలు ధారణ జరిపారు.

కార్యవర్గ సమావేశానికి మహారాష్ట్ర కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వసంత దాదాపాటిల్ అధ్యక్షత వహించారు.

సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, కేంద్ర ఆహార సహాయ మంత్రి శ్రీ షిండే, కేంద్ర సరఫరాల మంత్రి శ్రీ భాదిల్కార్, పార్లమెంటు సభ్యులు, మహారాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి మంగళగిరి మృతి: పలుపురికి గాయాలు

చిలకలపూడి పాండురంగ ఉత్సవంలో దుర్ఘటన

స్వకీయ విలేఖరి బందరు, నవంబరు 13:

గతరాత్రి సుమారు 10.15 గంటలకు చిలకలపూడి పాండురంగస్వామి ఉత్సవాలలో రబ్బరు బుడగలకు గాలిపట్టించే హైడ్రోజన్ గ్యాస్ సిలిండరు ఎగిలి అక్కడికక్కడే ఒకరు చనిపోయారు. మరో ఇరువురు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. ఇంకో ఇరువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని ఆసుపత్రి వైద్యులు చెప్పారు.

అరుగురు బాలురతో సహా మొత్తం 16 మందివి రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా ఆసుపత్రిలో ఇరువురు చనిపోయారు. ఆసుపత్రిలో ఆపరేషన్‌లు చేసి, నలుగురికి కాళ్ళు తీసివేయడం జరిగింది.

ఈ సిలెండర్లతో రబ్బరుబుడగల వ్యాపారం చేసే గొట్టిపాటి వెంకటేశ్వర్లు (కాకినాడ) బి. మస్తాన్ (మల్లదోలు), కొల్లివర నాగపోతరావు (వయస్సు14), కొల్లివర నాంచారయ్య (వయస్సు 14) ఇరువురు చల్లపల్లికి చెందినవారు) హిందూ కాలేజి విద్యార్థి బి. ప్రభాకరరావు, జె. వి. ఎస్. భూపాల్, తలగడదీవి సత్యనారాయణ (వయస్సు 8) కొల్లివర పోతరాజు (వయస్సు 6) తలగడ దీవి వెంకటేశ్వర(ప్రసాద్(వయస్సు19), పసుకుర్తి గాంధి (గుడ్లవల్లేరు), ఉంగరాల సూర్యనారాయణ (కొత్తపేట, విజయవాడ) వీరందరినీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

ఈ సిలెండరు ఆడుగు భాగం ప్రేలి క్రింద ఉన్న వాసరాల్లతో సహా తునా తుపకలు అయ్యాయి.

దివి తాలూకా చల్లపల్లికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బాలురలో ఒకరు చనిపోవడం, ఇరువురుకి కాళ్ళు తీసివేయడం జరిగింది. ప్రథమంలో క్షత గాత్రులందరికీ శ్రీ సి. ఎల్. నర్సయ్యనాయుడు నాయకత్వంలో యూనిట్ బృందం ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. టి. ఎస్. ప్రకాశరావు ఆసుపత్రికి చెందిన అందుబాటులో ఉన్న వైద్యులను సిబ్బందిని సమీకరించి, ఇష్టపడినకు క్షత గాత్రులకు చికిత్స నిర్వహిస్తున్నారు.

చనిపోయిన వారి పేర్లు : కొల్లివర క్ష్మీనారాయణ (చల్లపల్లి), పోట్ల నర్సయ్య (బందరు), సిలెండర్ కోసరు గొట్టిపాటి వెంకటేశ్వర్లు కాకినాడ). ప్రమాద పరిస్థితిలో ఉన్న వారిలో విజయవాడకు చెందిన ఉంగరాల సూర్యనారాయణ కూడా ఉన్నారు.

చైనాతో చర్చలకు భారత్ సిద్ధం

ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటన : పెకింగ్ వైఖరిలో సౌహార్దత గోచరిస్తున్నట్లు వివరణ

పారిస్, నవంబర్ 13 :

ఇతర దేశాలపట్ల చైనా సుద్భావపూర్వక మైధోరణితో కూడిన దర్శనలను గైకొనే సూచన కనపడుతున్నదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ అన్నారు.

దీనివల్ల మేము ప్రయోజనం పొందగలమని మేము ఆశిస్తున్నాము. అపరిష్కృతంగా ఉన్న మా సరిహద్దు సమస్యపై చర్చలు ప్రారంభించడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని శ్రీమతి గాంధి ఇక్కడనుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లడానికి ముందు విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

జనరల్ డిగాల్ స్మృత్యర్థం జరిగిన ప్రార్థన సమావేశంలో పాల్గొన్న అనంతరం భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడనుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లారు.

శ్రీమతి గాంధి ఇక్కడ ప్రెంచి అధ్యక్షుడు పాంపిడోతోను, ప్రధాని డెల్మాస్‌లతో చర్చలు జరిపారు. అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌ను, రష్యా అధ్యక్షుడు పోడ్గోర్నీని కూడా ఆమె కలుసుకున్నారు.

— — —:o: — —

జైపూర్, నవంబరు 13 : నేటితో 16 సంవత్సరాల ముఖ్యమంత్రిత్వ కాలాన్ని పూర్తి చేసిన రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న పి. టి. ఐ. విలేఖరితో ప్రసంగిస్తూ అన్ని సంవత్సరాలుగా రాజస్థాన్ ఎదుర్కొన్న సమస్యలకంటే ఇకపై ఎదురయ్యే సమస్యలే క్లిష్టంగా వుంటాయని అన్నారు.

ఆయన 38 వ రోట రాజస్థాన్ ముఖ్యమంత్రిగా 1654 లో పదవి స్వీకరించారు. ప్రస్తుతం [illegible] ఆయన [illegible] అన్నారు.

డిగాల్ వ్యక్తిత్వం

ఫ్రాన్స్ కంటే గొప్పదని నిక్సన్ జోహార్లు

పారిస్, నవంబరు 13 : ప్రపంచ చరిత్రలో చర్చిల్, ఐసెన్‌హావర్, అడినాయర్ పాటు డిగాల్ కూడా ఒక మహామహుడని అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ నిన్న కీర్తించారు.

పారిస్ నుండి అమెరికా తిరిగి వెడుతూ విమానంలోని తమ ప్రత్యేక గదిలో ప్రసంగిస్తూ, రెండవ ప్రపంచ యుద్ధంలో ఒక్క డిగాల్ తప్ప ఫ్రాన్స్‌ను మరెవరూ రక్షించి వుండేవారు కాదని అమెరికా అధ్యక్షుడుఅన్నారు.

తమ దేశాల కంటే కూడా గొప్పవారుగా ఎంచబడిన అతి కొద్ది మంది మనానీయులలో చార్లెస్ డిగాల్ ఒకరు అని ఆయన అన్నారు.

తాము ఉపాధ్యక్షుడుగా ఉండగా చార్లెస్ డిగాల్ అమెరికా వచ్చినప్పటి అనుభవాలను శ్రీ నిక్సన్ గుర్తు చేసుకుంటూ, శ్రీ డిగాల్ ఇంగ్లీషు సరిగా మాట్లాడేవారు కాదు కాని బాగా అర్థం చేసుకొనేవారనీ, ఆయన ప్రసంగాన్ని తర్జుమాదారుడు సరిగా తర్జుమా చేయకపోతే ఆయన తప్పులు దిద్దేవారని శ్రీ నిక్సన్ అన్నారు.

పారిస్‌లో అగ్రనాయకుల ముచ్చట్లు!

పారిస్, నవంబరు 13 : రెండు అగ్రరాజ్యాలు అన్ని విషయాలు నిర్ణయించుకునే ముందు ఒక చిన్న దేశం యీ సంభాషణలో జోక్యం చేసుకొనవచ్చునా ?

జనరల్ డిగాల్ స్మారక ప్రార్థనకు హాజరు కావడానికి పారిస్ వచ్చిన విదేశీ ప్రముఖులకు ఫ్రాన్స్ అధ్యక్ష భవనంలో జరిగిన విందు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు నిక్సన్, సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్నీ మాట్లాడుకుంటుండగా పై చతురోక్తితో శ్రీమతి గాంధి వారి సంభాషణలో చేరారు.

అగ్రరాజ్య నాయకు లిరువురు 11 నిముషాల పాటు మాట్లాడుకున్నారు. తాము జన్మతః ఉక్రెనియన్‌లమని, న్యూయార్క్, నాటింగ్టన్ తాము సందర్శించామని శ్రీ నిక్సన్‌తో శ్రీ పోడ్గోర్నీ చెప్పారు.

అమెరికాలో చూడవలసింది న్యూయార్క్ ఒక్కటే కాదని, శ్రీ నిక్సన్ జవాబిచ్చారు.

ఉప్పెనవల్ల 13 వేల యాత్రికులు గల్లంతు

తూర్పు పాక్‌కు చెందిన దీవిలో దుర్ఘటన

ఢాక్కా, నవంబరు 13

బంగాళ ఖాతంలో వున్న దుబ్లా ద్వీపానికి ఉప్పెన తాకిడి తగిలిన కారణంగా, అక్కడ వున్న పెక్కు వేల మంది హిందూ యాత్రికులు నీటకొట్టుకొని పోయివుండాలని భావించబడుతున్నదని విశ్వసనీయ వర్గాలవారు తెలియజేశారు.

దుబ్లా ద్వీపం పరిపాలనా బాధ్యత వహిస్తున్న ఖుల్నాజిల్లా అధికారులు, దుబ్లా ద్వీపంలో మత సంబంధమైన కర్మకాండ సాగిస్తున్న 13 వేల మంది యాత్రికుల స్థితిపట్ల ఆందోళన వెలిబుచ్చారు.

తుపాను కారణంగా యీ ఉప్పెన సంభవించినట్లు కనిపిస్తున్నది. ఈ తుపానువల్ల ఖుల్నా, చిట్టగాంగ్, కాక్స్‌బజారులకు, ఇతర ప్రాంతాలకుకూడా తీవ్ర నష్టం వాటిల్లి ఉండవచ్చునని భావించబడుతున్నది.

ప్రసార సదుపాయాలు విచ్ఛిన్నమైన కారణంగా యింతకుమించి సమాచారం అందలేదు.

మంత్రి వెంగళరావు పర్యటన కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జె.వెంగళరావు నవంబర్ 16న విజయవాడ వెడతారు. తర్వాత తెనాలి వెళ్లి అక్కడ పోలీస్ స్టేషనుకు ప్రారంభోత్సవం చేస్తారు. మరునాడు రాజధానికి తిరిగి వస్తారు.

ప్రముఖ నక్సలైట్ అప్పలస్వామి అరెస్టు

దురిబిడ్ కొండల్లో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13 : రామినీడు వంసకు చెందిన నక్సలైటు పి. అప్పలస్వామిని నిన్న శ్రీకాకుళం జిల్లాలోని కురుపం పోలీసు స్టేషన్ పరిధిలోగల దురిబిడి కొండల్లో జరిపిన దాడిలో పోలీసులు అరెస్టు చేశారు.

అప్పలస్వామి, నక్సలైట్ల కేంద్ర దళం మాజీ సభ్యుడు ప్రముఖ నక్సలైట్ నాయకుడు అదిబట్ల కైలాసంకు వారసుడుగా పనిచేశాడు. తులసివలస హత్య కేసుకు సంబంధించి అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

పోలీసులు ఒక ఎం. ఎల్. తుపాకిని, రెండు స్టెన్ వీరెలు, వెండి గిన్నెగల సంచీని అతని వద్దనుంచి స్వాధీనపర్చుకున్నారు. మరో పదిమంది నక్సలైట్లు పోలీసుల దాడినుంచి తప్పించుకు పారిపోయారు.

—:o:—

పెకింగ్, నవంబరు 13 : చైనా కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక అయిన పీపుల్స్ డెయిలీ నేడు మొదటి పేజీలో జనరల్ డిగాల్ స్మృతికి సంబంధించిన వార్తలకు అరపేజీ కేటాయించింది.

శ్రీమతి డిగాల్‌కు మావో సంపీ పాలు భూతి సందేశం పెద్ద అక్షరాలతో ప్రకటించింది. మావో సూక్తికం పక్కన పార్టీ అధ్యక్షుడు అన్న మాటలు లేవు.

ఫ్రాన్స్ అధ్యక్ష ప్రధానులతో శ్రీమతిఇందిరాగాంధి చర్చలు

పారిస్, నవంబరు 13 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు జార్జి పాంపిడోతో 10 నిముషాల పాటు సమావేశమైనారు. ఆమె ఫ్రాన్స్ప్రధాని జాక్సెస్ చిబన్—డెల్మాస్‌తో 45 నిముషాల పాటు పెక్కు ప్రపంచ పరిణామాలనుగురించి సమాలోచనలు జరిపారు.

జనరల్ డిగాల్ స్మారక ప్రార్థనలకు హాజరైన విదేశీ ప్రముఖులకు శ్రీ పాంపిడో చేసిన విందు అనంతరం శ్రీమతి గాంధి ఆయనను కలుసుకున్నారు.

విదేశీ నాయకులలో ఫ్రాన్స్ అధ్యక్షుని భవనానికి వెళ్లింది ఆమె ఒక్కరే. చల్లటి సిట్రాయెన్ (ఫ్రెంచి) కారులో ఆమె అధ్యక్ష భవనానికి వెళ్లారు. ఆమె ముదురు రంగు చీరెపై చల్లటి కోటు ధరించారు.

శ్రీమతి గాంధి వెంట ఫ్రాన్స్‌లో భారత రాయబారి శ్రీ ద్వారకానాథ్ చటర్జీ కూడా ఉన్నారు. అధ్యక్షి భవనంలో సమావేశం పూర్తయిన వెంటనే ఆమె కారులో శ్రీ చబన్‌డెల్మాస్ నివాసానికి వెళ్లారు.

ఫ్రాన్స్ ప్రధానితో మాట్లాడిన అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ సంభాషణలు ఆసక్తిదాయకంగా, ప్రపంచంలోని పెక్కు సంఘటనలను గురించి జరిగాయని తెలియజేశారు.

శ్రీ పాంపిడో ఇచ్చిన విందులో శ్రీమతి గాంధి అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌తోను, సోవియెట్ అధ్యక్షుడు పోడ్గోర్నీతోను యిష్టాగోష్ఠిగా మాట్లాడారు. సోవియట్‌లతో ఈ సంభాషణ గడచి పోయిందని, తెలియచ్చారు.

"అగ్రరాజ్యాలవారు నిర్ణయాలన్ని చేయక మునుపు చిన్న దేశం సంభాషణలో పాల్గొనవన్నన ?;; అని శ్రీమతి గాంధి నవ్వుతూ అడిగినట్లు ఒక ప్రత్యక్ష సాక్షి చెప్పారు.

ఫ్రాన్స్ సందర్శనకు పాంపిడో ఆహ్వానం

అధికారికంగా ఫ్రాన్స్ సందర్శించవలసిందని, అధ్యక్షుడు జార్జి పాంపిడో తమను తిరిగి ఆహ్వానించారని, శ్రీమతి గాంధి విన్నయిక్కడ తెలిపారు.

ఫ్రాన్స్ రావాలని తమకూ కోరికగానే ఉన్నదని, కాని 1971లో రాగలమని వాగ్దానం చేయలేమని ఆమె అన్నారు.

సిద్దిపేటలో ప్రజా సమితి అభ్యర్థిని ఓడించి తీరాలి

శ్రీ కొండా లక్ష్మణ్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: ప్రత్యేక రాష్ట్ర వాదులు సిద్దిపేట ఉప ఎన్నికలో ప్రజా సమితి అభ్యర్థిని నోడించవలసి వుండడానికి కారణాలను వివరిస్తూ తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ ఈ క్రింది విధంగా ప్రకటన చేశారు:

సిద్దిపేట ఉపఎన్నికలో ప్రచారం సాగిస్తున్న ప్రజా సమితి నాయకులు, కొందరు విద్యార్థులు, నేను ముఖ్యమంత్రితో స్నేహభావంతో చేతులు కలిపానని, అందువల్లనే ఈ ఉపఎన్నికలో ప్రజా సమితి అభ్యర్థి పరాజయాన్ని కోరుతున్నానని అబద్ధపు యీ ఆరోపణలు చేస్తున్నారు. అందువల్ల నా వైఖరిని సిద్దిపేట ప్రాంత ప్రజలకు, వోటర్లకు స్పష్టం చేయడం మంచిదని ఈ ప్రకటన చేస్తున్నాను.

నేను సిద్దిపేటలో ఉన్న కొద్ది వ్యవధిలోను ఈ క్రింది అంశాలను స్థానిక నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు నిజాయితీగా వివరించగలిగానని తెలపడానికి సంతోషిస్తున్నాను. (1)సమితినాయకత్వం తెలంగాణా ప్రయోజనాలను దెబ్బతీస్తూ వేరుబాటు తత్వాలలో అనైక్యతను కలిగిస్తున్న తీరు (2) వివిధ సమయాలలో తాను చేసిన వివిధ విజ్ఞప్తులకు: ప్రజల నుంచి అనుకూల వైఖరిని పాటించలేక పోయినప్పటికీ, సమితి నాయకత్వం ఒకే ఒక వ్యక్తిదన్న వైఖరిని కొనసాగిస్తూ వేరుబాటు వాదులలో చక్కగా సాధనకు జరిగే ప్రయత్నాలను విఫలం చేయడానికి స్వార్థంతో ప్రయత్నిస్తున్న తీరు. (3) సమితి నాయకులు తాము చేసిన వాగ్దానాలు ప్రకటనల నుంచి వెనక్కు తగ్గిన తీరు. (4) మెదక్ జిల్లా పరిషద్ ఎన్నికలో ముఖ్యమంత్రితో చేతులుకలిపి, ఆ తర్వాత కూడా దురాలోచనతో ఆయనతో సంబంధాలు కొనసాగిస్తూ తెలంగాణా ప్రజల లక్ష్యానికి ప్రజాసమితి నష్టం కలిగిస్తున్న తీరు.

ఎజెంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతి. మీ వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మూడు వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
నిడుమోలు	—	కృష్ణా
పెదకళ్లేపల్లి	—	,,
ముస్తాబాద్	—	,,
జి. కొండూరు	—	,,
ఇబ్రహీంపట్నం	—	,,

కావలెను. ఆంధ్రపత్రిక

అంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి!

కంకిపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

Roc No. 921/70 A 1/11-11-1970

కృష్ణాజిల్లా, కంకిపాడు గ్రామ పంచాయితీకి సంబంధించిన ఈ దిగువ నుదహరించిన పనులను చేయుటకు ది 26—11—70వ తేది గురువారం సాయంత్రం 4—00 గంటల వరకు సీల్డు టెండర్లు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు గారికి గాని లేక వారిచే అధికారము యివ్వబడిన వారిచే గాని స్వీకరించబడి అదేరోజు హాజరైన టెండర్లు దాఖలు సమక్షమున తెరువబడును. టెండర్లు దాఖలు చెయువారు పంచాయితీ ఆఫీసందు షెడ్యూలు రు:1-50 చెల్లించి టెండరు దాఖలు చేయనలయును. సకాలములో రాని, డిపాజిట్టు లేని టెండర్లు ఆమోదింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.

పని పేరు	డిపాజిట్టు
61,300 రూపాయలకు రోడ్డు పనులు మరియు 6" పక్కా డ్రైను పనులు చేయవలయును	5%

(సం.) వి. వెంకటేశ్వర్లు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కంకిపాడు పంచాయితీ.

షెడ్యూలు ప్రాంతాల భూ ముఠాలు

హైకోర్టుకు ఒక రిట్‌ను సవాలుచేసే మరొక రిట్‌కు అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13: షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఏ భూమి అయినా సరే, ఒక గిరిజనుని ద్వారానే అతని పూర్వీకుల ద్వారానే సంక్రమించి ఉండవలే నిర్ధారణ మూలాయనా సూచించబడి ఉన్న ఒక రిట్ పిటీషన్ రాజ్యాంగ విరుద్ధమని వాదిస్తూ దాఖలు చేయబడిన మరొక రిట్ పిటీషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ పి. నరసింహారెడ్డి స్వీకరించారు.

పై వివరంగా నిర్ధారించే అంశాన్ని ఖరారు కాకుండా నిలిపి వేయటానికి యీ రిట్‌ను న్యాయమూర్తి ప్రవేశ పెట్టుకొన్నారు.

ఇల్లెందు తాలూకాలోని ముత్తకినూరు గ్రామ పంచాయితీకి చెందిన శ్రీ నాదెండ్ల భాస్కరరావు, మరో 39 మంది యీ పిటీషనును దాఖలు చేశారు.

—:o:—

కలకత్తా, నవంబరు 13: బరాక్పూర్ ప్రాంతంలో నిన్న మార్క్సిస్టులకు నక్సలైట్లకు మధ్య బాంబులతో, సోడాబుడ్డలతో కొట్లాట జరిగింది. పోలీసులను రూపే ఇరువర్గాలవారు పారిపోయారు. రేయితాళాల ఒక బస్సుపై దుండగులు బాంబు విసిరారు. డ్రయివరుకు గాయాలైనాయి.

సికింద్రాబాదులో నవంబరు 7న అఖిలభారత హోంగార్డులు, పౌర రక్షణ సిబ్బంది ప్రదర్శించిన సుసంగిపు సభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

ఈజిప్టుకు రష్యా ఇతోధిక సహాయం

త్వరలో చేయనున్నట్లు అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు అన్వర్ సాదత్ ప్రకటన

కైరో, నవంబరు 13:

రష్యా సమైక్య అరబ్ రిపబ్లిక్‌కు యికముందు లోగడ ఎన్నడూ చేయనంతి యెక్కువగా సహాయం చేయగలదని ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ ప్రకటించాడు.

గతంలో లేనంత యెక్కువగా జరిగే ఈ సహాయం రూపు రేఖల గురించి ఆయన వివరించలేదు. ఈజిప్టు ఏకైక రాజకీయపార్టీ అరబ్ సోషలిస్టు యూనియన్ యొక్క జాతీయ మహాసభ ఎదుట ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.

సభ్యప్రాన్యంలో శాంతి స్థాపన పట్ల కలవున్న విశాల దృక్పథాన్ని కలిగి వున్నదని, అయితే అది న్యాయసమ్మతమైన శాంతి అయి, తీరాలని శ్రీ అన్వర్ సాదత్ ఉద్ఘాటించారు. ఇంతవరకు మనం శాంతినే కోరుతున్నాం. అయితే ఒటమినిమాత్రం అంగీకరించలేమని అని ఆయన అన్నారు.

నాసర్ మరణానంతరం రష్యా సమైక్య అరబ్ రిపబ్లిక్‌కు చేస్తానన్న మద్దతుకు విరామంగా అద్యతనభావిలో రష్యా సహాయం రానున్నదని శ్రీ అన్వర్ సాదత్ పార్టీకి తెలియజేశారు.

అణిరాజ్యాలు వాలుగన్యూయార్క్‌లో చర్చలను జరుపుతున్నప్పటికీ వాటిలో యెట్టి ప్రగతి లేకపోటానికి కారణం అమెరికాయేనని ఆయన ఆరోపించారు. ఈజిప్టును భయపెట్టాలనే ప్రచారం అమెరికా కొనసాగిస్తున్నది అని ఆయన అన్నారు.

మొత్తంమీద అరబ్ నాయకుని యీ ప్రకటనగం ఈజిప్టు ఇజ్రేల్‌తో రాజకీయ ఒప్పందానికి సరిష్కారానికి సంసిద్ధంగా వున్నదనే అభిప్రాయాన్ని కనిపిస్తున్నదని పరిశీలకులు అంచనా వేశారు.

అరబ్ రాజ్యాలు అంగీకరించిన అమెరికా శాంతి ప్రతిపాదనవల్ల ఇజ్రేల్ విద్రోహం తలపెట్టింది అని శ్రీ సాదత్ అన్నారు.

నిరవధిక యుద్ధ విరమణకు ఇజ్రేల్ ప్రధాని అంగీకారం

ఆరు ఇలా వుండగా టెల్‌అవీవ్‌లో ఇజ్రేల్ ప్రధాన మంత్రి శ్రీమతి గోల్డామీర్ ఒక ప్రకటనలో తాము శాంతి పరిష్కారం కుదిరే వరకు లేదా సంప్రదింపులు ప్రారంభమయ్యే వరకు కాలపరిమితి లేకుండా యుద్ధవిరమణ కొనసాగగలదు అని అభిప్రాయపడినామని అన్నారు.

ఇజ్రేల్ ప్రజలు నిజమైన శాంతికై అభిలషిస్తున్నారు అని ఆమె అన్నారు.

—:o:—

కృష్ణానగర్‌లో కాల్పులు

కృష్ణానగర్, నవంబర్ 13: నేడు ఇక్కడ దుండగులు బాంబులు విసిరినప్పుడు ఒక పోలీస్ కానిస్టేబిల్ కాల్పులు జరిపాడని కాల్పులలోగాని, బాంబుల దాడిలోగాని ఎవరూ గాయపడలేదని పోలీసులు చెప్పారు.

మరికొందరు దుండగులు మార్డాలోని బాలికల పాఠశాలపై కత్తులు, బాంబులతో దాడి జరిపారని, ఆఫీసు కాగితాలు, పుస్తకాలు, బెంచీలు ధ్వంసం చేశారని ఇక్కడకు అందిన అధికార వర్తమానం తెలుపుతున్నది. ఉపాధ్యాయులు భయభ్రాంతులై బయటకు పరుగెత్తుకుని వచ్చారు. పాఠశాల ఆవరణలో ఎర్ర పతాకాలను పాతిన తరువాత దుండగులు వెళ్ళిపోయారు.

— — —:o: — — —

ఫొటోగ్రాఫుల ప్రదర్శన

హైదరాబాద్, నవంబరు 13: నగరంలో సంభవించిన వరదలకు సంబంధించిన చిత్రపటాల ప్రదర్శనను యిటీవల చివేక వర్జనీ కళాశాలలో ఏర్పాటు చేశారు. దాని ద్వారా రు 1462—76 లభించింది.

వరద బాధితులకు తోడ్పడడానికి యీ ప్రదర్శన ఏర్పాటు జరిగింది. ఆదాయాన్ని వారికి యిస్తారు.

బాలల దినోత్సవం

ఆంధ్ర బాలానంద సంఘం వారు నవంబరు14న నారాయణగూడాలోని బాలానందం హాలులో బాలల దినోత్సవం జరుపుతారని బాలానంద సంఘం కార్యదర్శి శ్రీ న్యాయపతి రాఘవరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి డా: ఎం. ఎస్. అక్బర్ నరసయ్య హాజరు కాగలరు.

సిద్దిపేటలో మంత్రి లక్ష్మీనరసయ్య పభ్యుదయుల ప్రచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: ఆంధ్రప్రదేశ్ రవాణా మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎల్లారెడ్డి సత్యనారాయణ, సిద్దిపేట ఉప ఎన్నిక నందర్భంగా ఆ నియోజకవర్గంలో పర్యటించి నట్లారు.

వారు సభలు, సమావేశాలు జరిపి యువతీ వెళ్ళి పోటర్లను కలుసుకుని కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వి. రాజేశ్వరరావును గొప్ప మెజారిటీతో నెగ్గుకొనవలసిన అవసరాన్ని వివరించారు. పరిస్థితులు, అల్పసంఖ్యాక వర్గాల వారలను కూడా వారు సమర్థించారు.

వర్తకుల సభలో శ్రీ ఎల్లారం సత్యనారాయణ, మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ, శ్రేయోరాజ్య స్థాపనకు ఉద్దేశించబడిన కాంగ్రెసు విధానాలను వివరించారు. చిన్న రాష్ట్రాలు వర్తకానికి సహాయపడవని గుర్తించాలని వారు వర్తకులను కోరారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ప్రాముఖ్యాన్ని గురించి కొక్కి చెప్పారు. శ్రీ ఎల్లారం సత్యనారాయణ ఆ తర్వాత ఒక ప్రకటన చేస్తూ, కాంగ్రెసు అభ్యర్థి విజయం సాధించడం నిస్సందేహమని పేర్కొన్నారు.

సి. పి. ఐ అభ్యర్థి గెలుపు: రాజబహదూర్‌గౌడ్ విశ్వాసం

సిద్దిపేట ఉప ఎన్నికలో మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గురవారెడ్డి విజయం సాధించగలరన్న దృఢ విశ్వాసాన్ని కమ్యూనిస్టు నాయకుడు డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ నేడిక్కడ వ్యక్తం చేశారు.

ఎన్నికల ప్రచారం సందర్భంగా మితవాద కమ్యూనిస్టు పార్టీ ఈ నియోజకవర్గంలో 40కి పైగా బహిరంగ సభలు ఏర్పాటు చేసింది.

శ్రీ గురవారెడ్డి గెలవగలరన్న తమ ఆశాభావానికి కారణాలను డాక్టర్ గౌడ్ వివరిస్తూ 1967 ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థి 3 వేల ఓట్లను చీల్చారని, ఈ సారి పరిస్థితి మారిందని అన్నారు. సిద్దిపేట తాలూకా మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి యిప్పుడు తమ పార్టీ సిద్దిపేట తాలూకా విభాగం సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నారని, అప్పటి మార్క్సిస్టు అభ్యర్థి తమ పార్టీ కోసం పనిచేస్తున్నారని ఆయన వివరించారు. అందువల్ల 18 వేల కమ్యూనిస్టు ఓట్లు పడినట్లైనాయని ఆయన తెలిపారు.

శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, సి.హెచ్. రాజేశ్వరరావు వంటి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు ఎన్నికల ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజాసమితికి రాజకీయ కార్యక్రమం అనేది కూడా లేదని, డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు చాలా తక్కువస్థాయిలో ప్రచారం సాగిస్తున్నారని ఆయన వివరించారు. సిద్దిపేటలో విజయం సాధిస్తే తెలంగాణా హక్కుబాటుకు తోడ్పాటు కలుగుతుందని కొందరు సమితి కర్తలు, ఈ ఉప ఎన్నికలో విజయంవల్ల తెలంగాణా సమస్యకు పరిష్కారం కనుగొనడం సులభమవుతుందని మరి కొందరు చెప్పడం కూడా ప్రజలు గమనిస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రజా సమితి విజయం తథ్యం

శ్రీ ఎం జమాల్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: ఎన్నికల ప్రచారం అఖరు రోజున సిద్దిపేట గంజిలో డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ వి.బి. రాజు, తదితరులు మాట్లాడిన బ్రహ్మాండమైన బహిరంగ సభను చూస్తే తెలంగాణా ప్రజాసమితి యీ ఎన్నికలో పెద్ద మెజారిటీతో విజయం సాధించగలదనే విషయం స్పష్టం అవుతున్నది అని తెలంగాణా ప్రజాసమితి వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శ్రీ ఎస్. జమాల్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

జాతీయ సమైక్య సాధనకు యువజన కార్యకలాపాలు

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ రావు వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13: జాతీయ సమైక్య సాధన కార్యక్రమాన్ని తీవ్రతరం చేసి, యువజన సర్వీసు కార్యకలాపాలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె.ఆర్. వి. రావు నేడిక్కడ అంతర్జాతీయ విద్యా సంవత్సరంలో భాగంగా జాతీయ సమైక్య కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ యీ విషయం ప్రకటించారు.

భారత్ ఒక దేశమని, అది ప్రతి భారతీయుని చెందినదని ప్రబోధించే భారతీయ సాంస్కృతిక ప్రదర్శన ఈ కార్యక్రమం.

రానున్న తరాల వారిలో అంతర్జాతీయ సామరస్య భావాన్ని పాదుకొల్పేముందు, ప్రతి పౌరుడు తాను భారతీయుడని భావించేలా చేయడానికి ప్రయత్నించాలని మంత్రి చెప్పారు.

దేశ సమైక్య సాధనకు ఈ కార్యక్రమం ప్రజలలో ఉత్తేజం కలిగించగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

నిక్సన్, పాంపిడోలతో ఫ్రెంచి అధ్యక్షుని చర్చలు

పారిస్, నవంబరు 13: ఫ్రెంచి అధ్యక్షుడు జార్జి పాంపిడో రష్యా అధ్యక్షుడు నికోలాయ్ పోడ్గోర్నీ, అమెరికా అధ్యక్షులు నిక్సన్‌తో నేడు చర్చలు జరిపారు.

రష్యన్ అధ్యక్షునితో ఫ్రాన్స్—రష్యా సంబంధాలను మరింత పటిష్టం చేసే విషయమై చర్చించారని తెలిసింది. అమెరికన్ వర్గాలు మాత్రము తమ నాయకుడు లాంచనప్రాయంగా మాత్రం ఫ్రాన్స్ నాయకుని కలుసుకున్నారని అన్నారు.

విడివిడిగా జరిగిన యీ చర్చలలో ఆమెరికా అధ్యక్షుడు నిక్సన్‌తో ఫ్రాన్స్ అధ్యక్షుడు పాంపిడో చాలా సేపు మాట్లాడారు. కేవలం పరామర్శ మాత్రమే గాక యితర అంశాలపై కూడా చర్చలు జరిగి ఉండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ పోడ్గోర్నీ 72 నిముషాల సేపు ప్రెంచి ప్రెంచి అధ్యక్షునితో మాట్లాడిన తరువాత తాము శ్రీ పాంపిడోకు తమ పాలు భూతిని తెలియజేశామని, అటు తరువాతి గత మాసంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు రష్యా వచ్చినప్పుడు చేసుకున్న నిర్ణయాలు అమలు విషయమై చర్చించామని కూడా ఆయన అన్నారు.

సిద్దిపేట ఉపఎన్నిక

కమ్యూనిస్టు నాయకుల ప్రచారం

హైదరాబాద్, నవంబరు 13: సిద్దిపేట ఉప ఎన్నికలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ పి. గురవారెడ్డి కోసం ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది.

కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి, సి.హెచ. రాజేశ్వరరావు ఎం. ఎల్. ఏ., తీగల సత్యనారాయణ ఎం. ఎల్. ఏ., తమ్మారెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ధర్మభిక్షం, డాక్టర్ సి.హెచ్. వెంకటరామారావు, నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రచారం గావిస్తున్నారు.

నియోజక వర్గంలో పర్యటించటం పూర్తి చేసిన సి. పి. ఐ. రాష్ట్ర సమితి కార్యదర్శి వర్గం సభ్యుడు శ్రీ గిరిప్రసాద్, డాక్టర్ రాజబహదూర్‌గౌడ్, శ్రీమతి ఆరుట్ల కమలా దేవితో కలిసి నిన్న సిద్దిపేటకు వెళ్ళారు.

రు 6 లక్షల విలువైన వెండి జరీ, నైలాన్ నూలు స్వాధీనం

కార్వార్ సమీపంలో

కార్వార్, నవంబరు 13: కస్టంస్ శాఖ అధికారులు నిన్న యిక్కడకు మూడు కిలోమీటర్ల దూరాన సముద్ర తీరాన గల బింబ్రగ్రామంలోని ఒక ఇంటి నుంచి ఆరు లక్షల రూపాయల విలువైన వెండిజరీని, నైలాన్ దారాన్ని స్వాధీనపర్చుకున్నారు.

కార్వార్ తీరప్రాంతంలో దొంగరవాణా జరుగుతున్నదని పసిగట్టి, అప్రమత్తంగా వున్న కస్టంస్ అధికారులు గత నెల అంజదేవ్‌ద్వీపం సమీపాన 20 లక్షల రూపాయల విలువైన వెండిని స్వాధీనపర్చుకున్నారు.

దరోగారాయ్‌ని మార్చకుంటే బీహార్ ప్రభుత్వానికి పతనం

కొత్త కాంగ్రెస్ అధిష్ఠాన వారానికి అసమ్మతివర్గ శాసనసభ్యుల హెచ్చరిక

పాట్నా, నవంబరు 13:

బీహార్‌లో శ్రీ దరోగాప్రసాద్ రాయ్ స్థానే ప్రత్యామ్నాయ నాయకత్వం ఎన్నుకోవడంలో జాప్యం జరిగినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం పతనమై, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధింపు జరగవచ్చునని, బీహార్ కొత్త కాంగ్రెస్ అసమ్మతి వర్గీయులు పార్టీ అధిష్ఠానవర్గాన్ని హెచ్చరించారు.

నిన్న అసమ్మతి వర్గీయులు మూడు గంటల సేపు సమావేశం జరిపిన అనంతరం శాసన సభ్యుడు శ్రీ సత్యనారాయణ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, నవంబర్ 27వ తేదీలోగా ఏదో ఒక ఆదేశం యివ్వవలసిందని అధిష్ఠాన వర్గాన్ని తిరిగి కోరుతున్నామని తెలియజేశారు. రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశం నవంబర్ 27న ప్రారంభ మవుతున్నది.

పార్టీ విశ్వాసం పొందవలసింది గా ముఖ్యమంత్రిని కోరుతారా అని అడగ్గా, నాయకుని గురించి అధిష్ఠాన వారానికే తాము ఫిర్యాదు చేస్తే వుండగా, నాయకుని నుంచి తాము కోరేదేమి ఉండదని తాము భావిస్తున్నామని అసమ్మతి వర్గీయుల మరొక నాయకుడు శ్రీ విద్యాధర్ కవి జవాబిచ్చారు.

ఇదిలో ఉండగా, మిశ్రమ పాలక పక్షంలోని అయిదు పార్టీల మినీఫ్రంట్ నిన్న ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు అవకాశం గురించి యిష్టాగోష్ఠిగా చర్చించి కార్యాచరణ పద్ధతి పై నిర్ణయాన్ని వాయిదా వేసింది.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ బగన్ సంబ్రాదా ఢిల్లీలో వున్నందున బి. కె. డి. జార్ఖండ్, హెల్ జార్ఖండ్ శోషిత్ దల్, పి. ఎస్. పి. లతో కూడిన ఈ మినీఫ్రంట్ తన నిర్ణయాన్ని వాయిదా వేసింది.

మినీఫ్రంట్ సమావేశంలో శ్రీ భోలా పాస్వాన్ శాస్త్రి పాల్గొనడం విశేష విషయమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బీహార్‌లో రెండు ఐక్య సంఘటన ప్రభుత్వాలకు ఆయన నాయకత్వం వహించి ఉన్నారు.

రాష్ట్రపతి పాలన విధింపును బి. కె. డి. కోరబోదని, ఆరోగ్య మంత్రి శ్రీ శంకర్ దయాల్ సింగ్ బి. కె. డి చెప్పారు.

ముఖ్యమంత్రికి మెజారిటీ మద్దతు ఉన్నదని, శాసన సభ సమావేశానికి ముందు జరిగే పార్టీ సమావేశంలో అసమ్మతి వర్గీయుల వాదనలోని డొల్లతనం జయుల పడగలదని, ముఖ్యమంత్రికి సన్నిహితులైన వారాంకరు చెప్పారు.

శ్రీ లక్ష్మీనరసయ్య

రవాణా మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య 16న బహిరంగ సభను నెడతారు. గంగాల్ గ్రామంలో వార్షిక జిల్లా క్రీడోత్సవాలలో బహుమతి ప్రధానోత్సవ సభలో పాల్గొని అదే రోజు రాత్రి హైదరాబాద్ తిరిగి వస్తారు.

శ్రీ ఎ. ఎం. లాల్ విదేశీ పర్యటన

రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల మండల సహకార్యధ్యక్షుడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13: ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మండలసహకార్యాధ్యక్షుడు, వజీర్‌సుల్తాన్ పాకాకు సంస్థ అధ్యక్షుడు శ్రీ ఏ. ఎం. లాల్ కవులాలంపూర్ సింగపూర్, బాంకాక్, హాంకాంగ్‌లో పర్యటన నిమిత్తం బయలుదేరి వెడుతున్నారు. ఆయన నేటి రాత్రి మద్రాసు వెళ్ళి అక్కడ నుంచి విదేశీ పర్యటనకు వెడతారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎగుమతి వస్తువులకు మార్కెట్‌లను అన్వేషించేందుకు సమాన్య శరవుగా ఆయన కృషి చేస్తారు. అదే సమయంలో భారతీయులను ఇతరులను ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టవలసిందిగా ఆయన ఆహ్వానిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని వర్తకులు ఈ దేశాలలో పెట్టుబడులకు అవకాశాలను కూడా ఆయన పరిశీలిస్తారు.

—:o:—

రాష్ట్ర మంత్రుల విదేశీ పర్యటన పూర్తి

హైదరాబాద్ ఆగమనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి, సమాచారశాఖ మంత్రి శ్రీ అక్కిరాజు రామదేవారావు, చిన్న నీటి వనరుల మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఆరునాళ్ళ ఏడు రోజులపాటు ప్రపంచ పర్యటన చేసి నేడు విమానంలో ఢిల్లీనుంచీ హైదరాబాద్ వచ్చారు.

వారు జపాన్, అమెరికా, ఈజిప్టు, కొన్ని ఐరోప దేశాలు సందర్శించారు.

విమానాశ్రయంలో మంత్రులకు ఆశేష ప్రజానీకం స్వాగత మిచ్చారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి, పురపాలకశాఖ మంత్రి శ్రీ వెంకటరామానాయుడు ప్రభృతులు వారికి స్వాగత మిచ్చిన వారిలో వున్నారు.

కాకినాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు

1970—71 సంవత్సరమునకు ఈ క్రింద తెలియవరచిన దుస్తులను కుట్టేటానికి తేది 30—11—70 సా. 4 గంటల వరకు కాకినాడ మునిసిపాలిటి, సెక్రటరీ వారు లేక వారి ప్రతినిధి సీలువేసిన టెండర్లు స్వీకరించి అదే రోజు సాయంకాలం 4—30 గంటలకు తెరిచెదరు.

1 ఫుల్ ప్యాంట్సు, 2. ఫుల్ కోట్సు 3. హాఫ్ నిక్కర్స్ 4. హాఫ్ షర్ట్స 5. జాకెట్స్ రు. 500 లను డిపాజిటుగా మునిసిపల్ ఖజానాలో 28—11—70 తేదీలోగా చెల్లించ లేను. పెడ్యూళ్ళు ఒక్కొక్కటికి రు. 4-00 వంతున 28—11—70 తేది వరకు విక్రయించబడును.

ఇతర వివరములను పబ్లిక్ హెల్త్ పెన్షను, కాకినా: మునిసిపాలిటీనుండి అన్ని పని రోజులలోనూ ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం.) అర్. ప్రసాదరావు
సెక్రటరీ,
కాకినాడ మునిసిపాలిటీ.

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు

No. 8-III(3)276/70 Dt. 6-11-70

నోటిఫికేషన్

వాల్తేరు, ఆంధ్రా యూనివర్సిటీలోని మెకానికల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంటులో ఇంజిన్ అండ్ ఆటోమొబైల్ మెకానిక్ ఉద్యోగములకు ఈ క్రింది అర్హతలు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం స్కేలు రు. 125—8—205—9—250 మరియు అనుమతించబడు అలవెన్సులు.

1. ఇంజిన్ అండ్ ఆటోమొబైల్ మెకానిక్.

1. అవసరమైన అర్హతలు, అనుభవం 1. ఐ. టి. ఐ. ఎల్. సి. ఉత్తీర్ణులై ఉండవలెను. లేదా 'ఇంజిన్ అండ్ ఆటోమొబైల్ మెకానిజం' సబ్జక్టులో క్రాఫ్ట్స్‌మన్‌షిప్ సర్టిఫికెట్ పొంది యుండి, కనీసము రెండు సంవత్సరములకు తక్కువ లేకుండా ప్రత్యక్ష అనుభవము కలిగి ఉండవలయును.

లేదా

2. 'ఇంజిన్ అండ్ ఆటోమొబైల్ మెకానిజం' యందు స్కిల్డ్ వర్క్‌మన్‌గా కనీసము 4 సంవత్సరములకు తక్కువ లేకుండా ఒక ప్రఖ్యాత వర్క్షాపునందు అనుభవము కలిగియుండి, విద్యార్థులకు బోధించగలిగే సామర్థ్యము ఉండవలెను.

లేదా

3. 'ఇంజిన్ అండ్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్' మెకానిజం ట్రేడులో అప్రెంటిస్ కోర్సును ఒక ప్రఖ్యాతి చెందిన వర్క్షాపునందు లేదా రైల్వే, పబ్లిక్ వర్క్సు సంస్థలలోనూ లేదా సోర్సు డిపార్టుమెంట్స్ లేదా ఏదేని రాష్ట్ర ప్రభుత్వ, కాజీ ప్రభుత్వము యాజమాన్యములగల సంస్థలలో కనీసము మూడు సంవత్సరములకు తక్కువ లేకుండా అప్రెంటిస్‌షిప్‌ను పూర్తి చేసి ఉండవలెను. లేదా ప్రభుత్వము నిర్ణయించిన తగిన అధికారిచే జారీచేయబడిన కాంపిటెన్సీ సర్టిఫికేటును కలిగియుండవలెను. మరియు కనీసము ఒక సంవత్సరమునకు తక్కువ లేకుండా ప్రత్యక్ష అనుభవము పొంది యుండవలెను.

గమనిక: అభ్యర్థులు III పారం లేదా VIII తరగతి ఉత్తీర్ణులై యుండవలెను.

ఆసక్తి అభ్యర్థులు తమ వయసు, అనుభవము, సాధారణ విద్యార్హతలు, సాంకేతిక విద్యార్హతలు వగైరా వివరాలు స్వంత దస్తూరిలో వ్రాసిన దరఖాస్తు తమ పై అధికారి ద్వారా ఈ క్రింద పేర్కొనబడిన కడపటి తేదీలోగా అందునట్లు పంపవలెను.

(సం.) ఎం. గోపాలకృష్ణ రెడ్డి,
రిజిస్ట్రార్
వాల్తేరు, తేది. 4—11-1970

కాకినాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు

Rc. G4/works/70-71 (III) dated 26-10-70

ఈ క్రింద తెలియవర్చిన పనులకు సీలువేసిన టెండర్లను తేది 5—12—1970 సా. 3 గంటల వరకు కాకినాడ మునిసిపల్ సెక్రటరి వారిచేగాని వారి ప్రతినిధిచేగాని స్వీకరించబడి అదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును. అయా పనులకు ఎరురుగా తెలియపర్చిన టెండరు ఫారములు ఖరీదును తేది 3—12—1970 సా. 4 గంటలలోగా అనగా పని రోజుల లోనూ, ఆఫీసు వేళలలో చెల్లించి, టెండరు దాఖలెంట్లను కాకినాడ, మునిసిపల్ ఇంటిగ్రేటర్ వారి నుండి పొందవచ్చును. ప్రతిపనికి ఎరురుగా నిర్ణయించిన డిపాజిటు మొత్తమును కాకినాడ మునిసిపల్ ఖజానాలో నగదుగా లేదా మనియార్డరు ద్వారా 4—12—70 తేది సా. 4 గంటలలోగా చెల్లించవలెను. చెక్కులను స్వీకరించరు. డిమాండు డ్రాఫ్టులు, నేషనల్ డిపాజిట్ సర్టిఫికేట్లు మరియు ప్రామిసరీ నోట్సు రూపములో మాత్రము టెండర్లతోపాటు డిపాజిటులు అంగీకరించెదరు. టెండరుతోపాటు డిపాజిటు చెల్లించినట్లు చెలానును లేదా యితర రసీదులను జతపర్చని యెడల అట్టి టెండరు నిరాకరించబడును.

వ. నెం.	పని పేరు	అంచనా విలువ	ధరావతు	షెడ్యూలు ఫారంఖరీదు
		రు.	రు.	రు. పై.
1.	1970—71 కాలములో మునిసిపల్ ఆఫీసు కాంపౌండు ముందు సౌన్‌మెటీరియల్ సరఫరాచేసి ప్రాగులు పెట్టుట.	16900	452	5—15
2.	కాకినాడ వాటర్ వర్క్సు కాంపౌండు వద్దకు ఆర్. సి. సి. పైపులు సరఫరా చేయుట.	12000	300	4—12
3.	బోడవారి వీధిలో నేరెళ్లం వీధి నుండి నాయకర్ వీధి వరకు మాన్ హోల్ డ్రెయిన్ నిర్మాణము.	12900	312	4—12
4.	కాకినాడ వాటర్ వర్క్సు కాంపౌండు వద్దకు ఆర్. సి. సి. స్లాబ్సు సరఫరా చేయుట.	5700	143	3—09

(సం.) Ch. V. సుబ్బనారాయణ,
మునిసిపల్ ఇంజినీర్ & సెక్రటరి ఇన్‌ఛార్జి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు భవనముల శాఖ

చిట్ టెండరు నోటీసు నెం. 25694 కి 3-60 తేది 9.11.70

సీలువేసిన టెండర్లు ఈ క్రింద తెలుపబడిన పనులకు మొదటి, రెండవ మరియు మూడవ తరగతికి చెందిన రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి శ్రీ కాకినాడ, రహదార్లు భవనాలశాఖ సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునందు 22—12—70 తేది మధ్యాహ్నం 3 గం. వరకు తీసుకొనబడును. మరియు అదే రోజున మధ్యాహ్నం 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ధరావతు సొమ్ము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. (ఆర్&బి)	టెండరు షెడ్యూలు అమ్మకము పన్నుతో	కంట్రాక్టు కాలము
		రూ.		రూ. పై.	
1	విశాఖపట్నం వద్ద మద్రాసు కలకత్తారోడ్డు నేషనల్ హైవేను 5 డైవర్షన్ రోడ్డు కి. మీ— 8.659నుండి13.000 వరకు మె

ఆకాశవాణి

ఆదివారం, నవంబరు 15

హైదరాబాద్ -ఎ

405.4 మీటర్లు

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 వాద్య గోష్ఠి 7.40 సూక్తిముక్తావళి 7.50 స్త్రీతరంగం 8.30 చిత్రసీమ 9.00 మండే పిక్చర్.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 అ.భా. నాటక కార్యక్రమం.

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమల 7.15 వెలుగుబాట 7.30 మీరు కోరిన పాటలు 8.00 ప్రసంగం 8.10 శ్రీ మానవుడు 8.15 నాటిక 8.45 పయోలిన్ 9.15 రాగం, తానం, పల్లవి 10.00 భక్తి రంజని 10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప 333.3 మీటర్లు
విశాఖపట్నం 322.6 మీటర్లు

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత 7.00 శ్యామలాదేవి 8.00 బచ్చోం కోయే.

మ. 2.00 చిత్రవడ్కా 2.30 నీలిమ పత్రికలకు,

రా. 7.00 యువభారతి 8.00 వర్గం 8.30 హిందూస్థానీ సంగీతం 9.00 చిత్ర వళికి 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.00 సంగీత శిక్షణ 7.30 లయవిన్యాసం 8.30 బొమ్మరిల్లు.

మ. 11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 పసిడివంటలు 2.01 కె. వి. నారాయణస్వామి 3.00 హైదరాబాద్‌వలె.

సా. 5.30 పయోలిన్, భూపాయ్ యుగళం 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వీరాభిమన్యు — బుర్రకథ 7.15 పంటసీమలు 7.45 యువ భారతి 8.15 అంతర్వాణి—నాటిక 9.15 రాగం, తానం, పల్లవి 10.00 భక్తి రంజని 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 నాదస్వరం 9.15 చిత్తర అరంగం 10.30 హిందూస్థానీ సంగీతం.

మ. 11.55 మానిల సెయిదిగల్ 12.00 జె. మంగళం 1.00 ఎం. లలిత : వీణ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 3.00 చిత్రగానం 3.30 నాటిక 4.30 లీలావతి గోపాలకృష్ణన్.

సా. 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 నాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.45 సీరియల్ నవల 9.30 9.30 మీనాక్షి తిరుకల్యాణం—హరికథ 10.30 ఎం. లలిత: వీణ 11.00 జనగణమన.

కాకినాడ మునిసిపాలిటీ

నోటిఫికేషను

కాకినాడ మునిసిపాలిటీలో తక్కువ ఆదాయము వచ్చువారి నిమిత్తము 20 ఇండ్లు కట్టుటకు మొత్తము సొమ్ము 3,12,000 రూపాయలు (మూడు లక్షల పన్నెండు వేల రూపాయలు) పూర్తిగా ఋణము లైన్ ఇన్సూరెన్సు కార్పొరేషనువారి నిధులనుండి పొందుటకు కాకినాడ మునిసిపలు కవున్సిలువారు 5—10—70వ తేది గల తీర్మానం నెం. 246 లో సంకల్పించియున్నారు.

కాబట్టి పైన పేర్కొన్న పథకమునకు లైన్ ఇన్సూరెన్సు కార్పొరేషనువారి నిధులనుండి ఋణము తీసుకొనవలెనని సంకల్పించియున్నందున, సదరు ఋణమునకు సంబంధించిన ఏ విధమైన అభ్యంతరము కలిగినను ఈ నోటీఫికేషను ప్రచురించిన వారము దినములలోగా అట్టి అభ్యంతరములను మునిసిపల్ సెక్రెటరీవారికిగాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికిగాని తెలియజేయవలెను. వ్యవధి దాటిన తరువాత వచ్చు అభ్యంతరములు పరిశీలింపబడవు.

అప్పుదరఖాస్తు ప్రపత్రాలు

1.	లోకల్ బాడీ పేరు —	కాకినాడ మునిసిపాలిటీ
2.	ఏ ప్రయోజనము నిమిత్తము అప్పు అవసరమైనది. —	తక్కువ ఆదాయము వచ్చువారికి 20 యిండ్లు కట్టుటకు.
3.	మొత్తం ఖర్చునకు ఎస్టిమేటు, లేదా లోనును గురించి — దీనిని నిర్వహించుటకు సంకల్పించినందున దీనిలో అట్టి భాగము	3,12,000 (మూడులక్షల పన్నెండు వేల రూపాయలు.)
4.	అప్పు తేవాలని సంకల్పించిన మొత్తం	3,12,000 (మూడులక్షల పన్నెండు వేల రూపాయలు.)
5.	అప్పు తేవాలని సంకల్పించినచో సెక్యురిటీ వివరము —	మునిసిపల్ జరల్ నిధులు
6.	పైన పేర్కొన్న నిధి దేని క్రింద విధింపబడినదో దాని వివరము. —	ఆంధ్రప్రదేశ్ మునిసిపలు చట్టము ప్రకారము విధింపబడిన పన్నులు ప్రభుత్వము యిచ్చు గ్రాంటుల వగయి రా.
7.	డబ్బు ఏ తేదీలోగా అప్పు తేవలసివున్నది	31—3—71.
8.	డబ్బు ఏ వడ్డీ రేటుపై అప్పు తేవలసియున్నది.	మామూలు షరతుల ప్రకారము.
9.	ఎన్ని సంవత్సరములకు ఈ డబ్బు తేవాలని సంకల్పించడమైనది. మరియు దీని తిరిగి చెల్లించవలసిన పద్ధతి.	మామూలు షరతుల ప్రకారము
10.	లోకల్ అథారిటీ ఆర్థిక స్థితి వివరములు	మైనాన్సియల్ స్టేటుమెంటు జత పరచడమైనది.

శ్రీ కార్యదర్శి,
కాకినాడ మునిసిపాలిటీ

విద్యా విషయక గ్రాంటులు

సత్వర పరిష్కారానికి విజ్ఞప్తి

సత్తెనపల్లి, నవంబరు 13: పురపాలక సంఘాల విద్యావిషయక గ్రాంటుల సమస్యలు తక్షణం పరిష్కరించి పాఠశాలలు మూత పడకుండా, విద్యార్థులు యిక్కట్టుల పాలు కాకుండా, ఉపాధ్యాయులు నిరుద్యోగానికి గురి కాకుండా, ప్రభుత్వం వెంటనే అత్యవసర చర్యలు గైకొనాలని నర్సాపురం పురపాలక సంఘంవారి పాఠశాల మూసివేత నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ జాతీయ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు, అర్ట్స్, క్రాఫ్ట్స్ టీచర్స్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.పి. వస్త్రానయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్యల పరిష్కారంలోను, ఉత్తర్వులు అమలు పరచడంలోను ప్రభుత్వ జాప్యం వల్ల అప్పుడప్పుడు ఉపాధ్యాయులు ఆందోళనలకు దిగవలసి వస్తున్నదని, ఆందోళన జరుపనిదే సమస్యల పరిష్కారం కావనే భావన ఉద్యోగులలో కలుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వర ఉపాధ్యాయులకు నెల కాగానే జీతాలివ్వడం, యేండ్ల తరబడి నిలిచివున్న బకాయిలు యిచ్చి కొన్ని అప్పులైనా తీర్చుకొనే అవకాశం కలిగించడం, త్వరలో స్కేలు నిర్ణయం—అందరి లోపాలు సవరించడం, టి.పి.ఎస్. నిల్వలు తెలుపడంవంటి విషయాలు వెంటనే పరిష్కరించాలని శ్రీ వస్త్రానయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

—:o:—

జగన్నాథపురంలో హౌసింగ్ కాలనీ

మంత్రి పెరుమాళ్ళుచే శంకుస్థాపన

సాలూర్లు, నవంబరు 13: ఏటా నాలుగు నేల వంది బీద కుటుంబాలవారికి గృహ నిర్మాణాలు జరపాలని ప్రభుత్వం నిశ్చయించిందని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్లు పేర్కొన్నారు.

పోడూరు మండలంలోని జగన్నాథపురం పారిజవాడలో రాజేంద్రనగర్ హౌసింగ్ కాలనీకి ఆయన శంకుస్థాపన చేశారు.

పారిజవులకు యిండ్ల స్థలాలు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతున్నదని, జిల్లా కలెక్టరుకు ప్రత్యేక అధికారాలు యివ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ పెరుమాళ్లు చెప్పారు.

సభకు పోడూరు మండల అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. కాలనీ నిర్మాణం వచ్చే సంక్రాంతిలోగా పూర్తి కావించడానికి కృషి జరుగుతున్నదన్నారు. నర్సాపురం సబ్ కలెక్టరు శ్రీ టి.వి. ఆనందకుమార్ సభను ప్రారంభించారు.

శ్రీ మాజేళ్ల సత్యనారాయణ అతిథులకు స్వాగతం పలికారు. శ్రీ లొల్ల శ్రీరాములు సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ సత్తి వెంకటరెడ్డి, కర్రి రెడ్డయ్య, బి. డి. ఒ. శ్రీ ఎస్.వి. ఎస్. సూర్యనారాయణ రాజులు ప్రసంగించారు.

సర్పంచ్ శ్రీ చెల్లుబోయిన ముత్యాలు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

జూపూడిలో దొమ్మా 144వ సెక్షన్

అమలు

(ఆంధ్రపత్రిక వ్రతిని)

గుంటూరు, నవంబరు 12 : పొన్నూరు సమీపంలోని జూపూడి గ్రామంలో పంచాయితీ తగాదాల మూలంగా ఈనెల 8వతేదీన ఒకవర్గంవారు సర్పంచ్ శ్రీ కె. కోటేశ్వరరావును కొట్టినట్లు ఆరోపించబడింది. అనంతరం ఆ రోజు మధ్యాహ్నం గ్రామంలో రెండువర్గాల మధ్య కొట్లాట జరిగింది. ఎనిమిది మంది గాయపడ్డారు.

పరిస్థితిని అదుపు చేయడానికి పొన్నూరు నుండి సాయుధ రిజర్వ్ పోలీస్ దళాన్ని జూపూడి పంపారు. గ్రామంలో 144వ సెక్షన్ అమలు చేయబడుతున్నది. ఇరు వర్గాలకు చెందిన 100 మందిని విచారించారు.

ఢిల్లీలో ఫ్రెంచి రాయబారి కార్యాలయంలో జనరల్ డిగాల్ మృతి సందర్భంగా పులపబడిన సంతాప గ్రంథంలో ప్రధాన మంత్రి సంతకం చేస్తున్నారు.

కోరుకొండ సమితిలో గృహ నిర్మాణాలు

మూడు గ్రామాలకు బుణాలు మంజూరు

రాజమండ్రి, నవంబరు 13: రాజమండ్రి తాలూకాలోని కోరుకొండ పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం, సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షులు శ్రీ కోర్పు తమ్మయ్య అధ్యక్షతను జరిగింది.

స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియావారిని, కోరుకొండలో వారి బ్యాంకు శాఖనూ ఏర్పాటు చేయించవలసినదిగా కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఒక పాల కేంద్రమూ, స్థానిక గ్రంథాలయ బ్రాంచికూడా ఏర్పాటు చేయవలసినదిగా ఆయా శాఖాధికార్లను కోరుతూ తీర్మానించారు.

గృహ నిర్మాణాలు గాను, ఆమ్యతాపురము కు రు. 240000, కోటి తేనవరమునకు రు. 216000, శ్రీరంగపట్నమునకు రు. 372000 రుణములు మంజూరు చేశారు.

రంపయ్యపాలెం, బుచ్చంపేట, జంబూపట్నం, వెదుళ్లపల్లి గ్రామాలలోని హరిజన వాడలలో ఉన్న బావుల మరమ్మత్తుకు రు. 2750 లూ.

కేర్ సంస్థ ద్వారా మధ్యాహ్న భోజన యేర్పాటుకు రు. 2000 లూ, రోడ్లకు కోటికేసుం నుంచి బొల్లెడ్డపాలెం రు. 4000 లూ, గంగంపాలెం, రంపచోడవరంపాలెం రస్తాకు రు. 4000 లూ, ఆర్. జి. రోడ్డు నుంచి వెదురుపాక కలిపే రస్తాకు రు. 2000 లూ, రాజంపేట, కాటవరం రస్తాకు రు. 2000 లూ, తంటికొండ గేదెంపాలెం రస్తాకు రు. 2000 లూ, మునికూడలి కాటవరం రస్తాకు రు. 2000, బుచ్చంపేట ఉండేశ్వరపురం రస్తాకు రు. 4000 లూ, మొత్తముగా రు. 19000 మంజూరు చేశారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలలో వ్యవసాయిదులకు రు. 3000 లూ, పశువుల అభివృద్ధికి రు. 3000 లూ, గ్రామీణ ఆరోగ్యమునకు రు. 4000 లూ, పరిశుభ్రతకు రు. 500 లూ, రవాణాకు రు. 5000 లూ, సాంఘిక విద్యావికాసానికు రు. 675 లూ సాంఘిక సంక్షేమానికి రు. 500 లూ కేటాయించారు. (స్వ.వి.)

—:o:—

గోపాలం సాగర్ రిజర్వాయర్

ఆయకట్టుదారుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13 : శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా మందాస గ్రామంలో గోపాలసాగరం రిజర్వాయర్ క్రింద ఆయకట్టు విస్తీర్ణాన్ని పెంపుదల చేయాలని ఆయకట్టుదారులు కోరుతున్నారు.

మధ్యతరహా ఇరిగేషన్ మంత్రి శ్రీ ఆర్. నారపరెడ్డికి విన్నపత్రం సమర్పించారు. గోపాలసాగరం పెద్దచెరువు అని, దానిపై రిజర్వాయరు నిర్మాణానికి అంచనాలు తయారయినాయని ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. జగన్నాథరెడ్డి పేర్కొన్నారు.

ప్రస్తుతం చెరువు కింద ఆయకట్టు రెండు వేల ఎకరాలు గలదని, రెవిన్యూ అధికారులు ఆరు వందల ఎకరాలుగా మాత్రమే చూపుతున్నారని వారు పేర్కొన్నారు.

ప్రస్తుతం గల రెండు వేల ఎకరాల ఆయకట్టు లేక మరి 2500ల ఎకరాలు రిజర్వాయర్ పూర్తి అయిన తరువాత సాగులోకి తీసుకు రావచ్చునని అన్నారు.

చెరువు కింద గల ప్రస్తుతం ఆయకట్టు విషయం, కొత్తగా ఏర్పాటు చేయదలచుకొన్న ఆయకట్టు విషయం తిరిగి దర్యాప్తు జరుపవలసిందిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ప్రాజెక్టును తిరిగి అంచనా వేయవలసిందిగా శ్రీ నారపరెడ్డి ఉత్తర్వు చేశారు.

—:o:—

నవమానవ ప్రాముఖ్యం

న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: జాతీయ, భాషావిషయక తదితర సమస్యల పరిష్కరించిన నవమానవుడు రష్యాలో రూపొందడం జరిగిందని సోషలిస్టు విప్లవ 53వ వార్షికోత్సవ సందర్భంగా యిక్కడ జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి పేర్కొన్నారు.

అలాంటి నవమానవ నిర్మాణమే నేటి ప్రపంచ శాంతికి పరిష్కార మార్గమన్నారు.

అక్టోబరు విప్లవ ప్రాముఖ్యాన్ని శ్రీ రాజబహదూర్‌గౌర్ వివరించారు. సోషలిస్టు దేశం, తదితర అభివృద్ధి చెందుతున్న దేశాలు సరిసమానతను పాటిస్తూ సహాయం చేసుకుంటున్నాయన్నారు. అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోకపోవడం సరయిన సహకారం అందనేయడం జరుగుతున్నదన్నారు.

వియత్నాం, క్యూబా మొదలయిన చిన్న దేశాలు బహ్మాండమైన అమెరికాను ఏ విధంగా ఎదిరించగలిగింది శ్రీ మొహిత్‌సేన్ వివరించారు.

1917లో రష్యాలో సంభవించిన మహత్తర పరిణామాన్ని శ్రీ ఎల్. ఎస్. గుప్తా వివరించారు.

ప్రొఫెసర్ బెర్గిన్, శ్రీ ఎగ్మనోవ్‌లు ప్రసంగించారు.

డాక్టరు పద్మావతిశాస్త్రి వందన సమర్పణ చేశారు.

చక్కెర పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొనే గడ్డు సమస్యలు

శ్రీ హెచ్.వి.ఆర్. అయ్యంగార్ హెచ్చరిక

బొంబాయి, నవంబరు 13 : దేశంలో ప్రస్తుతం చక్కెర పరిశ్రమ రాజకీయరంగంలో ఒక ఆటవస్తువుగా తయారైందనీ, యీ పరిశ్రమ క్లిష్ట సమస్యలు ఎదుర్కొంటున్నదనీ, పరిశ్రమ భవిష్యత్తు అస్పష్టంగా వున్నదనీ, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నరు, ప్రస్తుతం దక్షిణాది చక్కెర కంపెనీల చైర్మన్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

దేశంలో వ్యవస్థీకృతమైన పెద్ద పరిశ్రమలలో చక్కెర పరిశ్రమ రెండవదనీ, ఆటువంటి పరిశ్రమపై కేంద్ర కంట్రోలును కొనసాగించటం వివేకవంతమైన పద్ధతి కాదనీ ఆయన అన్నారు.

ఒక ప్రాంతానికీ మరొక ప్రాంతానికీ చక్కెర పరిశ్రమలో తేడాలు వున్నవనీ, విభిన్నమైన సమస్యలు, నిర్వహణ పద్ధతులలో వ్యత్యాసాలు వున్నవని ఆయన అన్నారు.

దక్కన్ చక్కెర ఫ్యాక్టరీల సంఘం 31వ వార్షిక సమావేశాన్ని నిన్న ఇక్కడ ప్రారంభిస్తూ శ్రీ అయ్యంగార్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :

పూర్తిగా కంట్రోలు రద్దు చేయాలని పరిశ్రమ అడుగక పోయినా, ప్రాంతీయ ప్రాతిపదికపై సమస్యల పరిష్కారానికి, ప్రతిపాదనలను సమర్పించాలని ఆయన అన్నారు.

ఉత్పత్తిలో చక్కెర పరిశ్రమ అద్భుతమైన అభివృద్ధి సాధించింది. అయితే ఇది వాటాదార్లకు, పరిశ్రమకు చాల వ్యయంతో కూడుకొనిన పని. వాటాదార్లలో చాలా మంది రైతులే పరిశ్రమలో లాభం తగ్గిపోతున్నది. ఈ విషయం రిజర్వుబ్యాంకు ప్రతి ఏటా తెలుపరించే అంకెలలో వెల్లడి అవుతున్నది.

ఉత్తరాదిన చక్కెర పరిశ్రమ సమస్యలకు దక్షిణాదిలో చక్కెర పరిశ్రమ సమస్యలకు చాల తేడావుంది. తమిళనాడులో పోల్చిచూస్తే మహారాష్ట్రలో చక్కెర పరిశ్రమ మెరుగైన స్థితిలో వున్నది అని ఆయన అన్నారు.

ప్రస్తుత సీజనులో కూడా కనీస ధరను కేంద్ర ప్రభుత్వం 9.4 శాతం రికవరీలో ముడిపెట్టి ప్రకటించినందుకు ఆయన తమ విస్మయాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ ఎస్. ఎల్. లిమాయే అధ్యక్షోపన్యాసంలో కేంద్ర ప్రభుత్వపు పాక్షిక కంట్రోలు విధానంవలనే చక్కెర ఉత్పత్తి రు. 42.6 లక్షల టన్నులకు పెరుగుటకు తోడ్పడినదని పేర్కొన్నారు.

మిగులు సమస్య పరిష్కారానికిగాను 12 లక్షల టన్నుల అవాంతరపు నిల్వలు ఏర్పాటుకు సేవ్ కమిషన్ సిఫార్సు చేసినట్లుగా అనుమతించాలని శ్రీ లిమాయే విజ్ఞప్తి చేశారు.

దేశం ఆర్థికపరిస్థితిలో నేడు ప్రధానమన్న ద్రవ్యోల్బణం వ్యాప్తి చెంది వేతనాలు పదేపదే పెంచవలసిరావటం అని, శ్రీ అయ్యంగార్ తమ ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు.

ఉత్పత్తిని నిర్వర్తా పెంపొందించటమే, ప్రస్తుత సమస్యలు పరిష్కారం కావటానికి మార్గం అని ఆయన అన్నారు.

—:o:—

సామాన్యులకు పొదుపరితనం

శ్రీ ఎన్. టి. రామారావు వివరణ

ఒంగోలు, నవంబరు 13 : సామాన్యుడు చిన్న తరహా పొదుపును అర్థం చేసుకున్నపుడు తమ లక్ష్యం నెరవేరుతుందని సినీ నటుడు శ్రీ ఎన్. టి. రామారావు యిక్కడ పేర్కొన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు పొదుపరితనాన్ని అలవర్చుకోవాలని, తద్రీత్యా పెన్సిళ్లు, నోటు పుస్తకాలు మొదలయిన ఖరీదు చేసుకోవాలనిఆయన హితవు చెప్పారు. పొదుపు పక్షోత్సవ సందర్భంగా ఆయన యిక్కడకు వచ్చారు.

మధ్యతరహా ఇరిగేషను మంత్రి శ్రీ రొండా నారపరెడ్డి అధ్యక్షత వహించారు.

ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టరు శ్రీ నుహమ్మద్ అలీ శ్రీ ఎన్. టి. రామారావుకు స్వాగతం చెప్పారు.

కూలీలు, గ్రామీణులు పొదుపరితనం అలవరుచుకోవాలని, అదివారి భవిష్యత్తుకు పనికిదని శ్రీ రామారావు అన్నారు.

ఇంత వరకు విశాఖపట్నం జిల్లాలో రు. 25 లక్షలు, తూర్పు గోదావరి జిల్లాలో రు 25 లక్షలు, పశ్చిమ గోదావరి జిల్లాలో 16 లక్షలు రూపాయలు, కృష్ణా జిల్లాలో 27 లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందనీ, గుంటూరు జిల్లాలో రు 30 లక్షలు ఒంగోలు జిల్లాలో ఏడు లక్షల రూపాయలు వసూలయినాయని అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. వి. రమణారెడ్డి, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. ఎస్. స్వామి, నేషనల్ సేవింగ్స్ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎస్. రంగనాథ రావులు ప్రసంగించారు.

20 వేల మంది సభకు హాజరయినారు. (స్వ. వి)

ఆంధ్ర పితామహుని విశిష్టత

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి జోహార్లు

విజయవాడ, నవంబరు 13 : ఆనాటి నిరంకుశ నిజాం పరిపాలన కాలములో తెలుగు ప్రజల సర్వతో ముఖాభివృద్ధికై శ్రీ హనుమంతరావుగారు గ్రంథాలయ ఆంధ్రోద్యమముల ద్వారా చేసిన కృషి చరిత్రాత్మకము. శ్రీ హనుమంతరావుగారికి సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకట రంగారెడ్డి సహపరులై తెలంగాణ ప్రజలలో చైతన్యమును కల్గించి తెలుగుజాతిని తీర్చి దిద్దినారు.

శ్రీ హనుమంతరావుగారు విశిష్ట వ్యక్తి. నిరంతర కర్మయోగి. నిరాడంబరులు. గంభీర ప్రశాంత మనస్కులు. కార్యసాధకులు. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం, శ్రీ రాజరాజనరేంద్ర భాషా నిలయమువంటి సంస్థలు శ్రీ హనుమంతరావుగారి కృషివలననే చిరంజీవులై వర్ధమానముగ నున్నవి. తమ ప్రశాంత నిష్కామసేవల వలన ఆటు ప్రభుత్వములో ఇటు ప్రజలలో అన్ని వర్గములు వారి మన్ననలందుకున్నారు.

విశాలాంధ్రోద్యమమునకు చేయూతనిచ్చి, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పుడు వారు పొందిన ఆనందమునకు మేరలేదు. ఇటీవల తెలంగాణాలో జరిగిన వికృత చర్యలకు హనుమంతరావుగారు పొందిన ఆవేదన వర్ణించరానిది. సమైక్య ఆంధ్రప్రదేశ్ యె నాదేయ మని వారు స్పష్టీకరించినారు.

వృద్ధాప్యములో హైదరాబాద్ మేయరు పదవిని, ఆంధ్ర ప్రదేశ శాసన మండలి అధ్యక్ష పదవిని దక్షతతో నిర్వహించి, అందరి మన్ననలందుకుని, ఆ పదవులకే విశిష్టత చేకూర్చిన శిఖరులు శ్రీ హనుమంతరావుగారు.

ఆంధ్ర ప్రజలు శ్రీ హనుమంతరావుగారిని ఉన్నత రీతిని గౌరవించినారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌తో పూజించింది. భారత ప్రభుత్వం పద్మ విభూషణ బిరుదుతో సత్కరించినది. వారి గుణ నామము ఆంధ్రకు చిరకాలము. మట్టిలో జీవితమును నడపి, పూర్ణాయుష్యులతో పూర్ణపురుషులై అలనాడు భీష్ముడు అంపశయ్య పీడనున్నట్లుగా కొంత కాలమైనా స్వస్థతతో కాలము గడుపుతూ, గత నీతులు కాలము శాశ్వతముగా కన్ను మూసిన శ్రీ హనుమంతరావుగారు ధన్యజీవులు. మూడు దశాబ్దాలుగా వారితో గల సన్నిహిత పరిచయములు మరువరానివి. ఆ మహాపురుషునికి జోహార్లు అర్పిస్తూ వారి ఆత్మకు శాశ్వత శాంతి చేకూర్చ ఈశ్వరుని ప్రార్థిస్తున్నాము.

పారిస్, నవంబరు 13 : ఫ్రెంచి అధ్యక్షులు జార్జి పాంపిడో నేడు అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌ను, రష్యా అధ్యక్షుడు బ్రెజ్‌నేవ్‌ను కలుసుకోగలరని విశ్వసనీయ వర్గాలవారు వెల్లడించారు. ఇటలీ అధ్యక్షుడు కూడా ఆయన విన్న కలుసుకుంటారు.

నిశిష్టతను కోరువారందరూ

పిరమిడ్

పోర్టులాండ్ సిమెంటునే

ఎన్నుకొనుటకు మూడు ముఖ్యకారణాలు

త్వరితంగా అతి బలిష్టతతోపాటు అత్యధిక శాశ్వత దృఢత్వం:
పిరమిడ్ పోర్టులాండ్ సిమెంటు ఎక్కువ దృఢత్వము కలిగిన సిమెంటు. అందువలన చాల పొదుపైనది. I.S.I (ప్రమాణము)వారు నిర్దేశించిన మూడు మరియు ఏడు రోజుల కనీసపు ఒత్తిడి శక్తికి రెండు రెట్లు అధిక శక్తిని కలిగి యుండుటవలన. తక్కువ సిమెంటు వాడడంతో మీ నిర్మాణ వ్యయమును తగ్గించుకొని ఎక్కువ ప్రయోజనం పొందండి!

శీఘ్రకాలంలో చట్రముల (షట్టరింగుల) విడుదల
పిరమిడ్ సిమెంటుతో అతి శీఘ్రకాలంలో అత్యంత దృఢత్వమును పొందుటవలన చట్రములను (షట్టరింగులను) తొందరగా విడుదల చేయవచ్చును. తద్వారా నిర్మాణ కాలవ్యయము ఎంతో తగ్గుతుంది. ఫ్రీకాస్ట్ కాంక్రీటు పనులకు పిరమిడ్ సిమెంటు అదర్శప్రాయమైనది.

సాటిలేని నాణ్యత
మెగ్నీషియం అతి తక్కువగా వుండడం. తయారీలో రసాయనిక నియంత్రణ. మిల్స్‌లలో బాగా కాల్చబడడంవల్ల పిరమిడ్ సిమెంటుకు విశిష్టమైన నాణ్యత చేకూరుచున్నది.
పిరమిడ్ సిమెంటు వాడితే మీ నిర్మాణములు బీటలు, పగుళ్లు లేకుండా అందంగా వుంటాయి.
PC-58092



ఎల్లప్పుడూ పిరమిడ్ సిమెంటునే వాడండి!
అంతర్నిర్మితమైన దృఢత్వమునకు, పొదుపుకు పిరమిడ్ పెట్టినది పేరు
తయారుచేయువారు:
పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
సిమెంటునగరు P.O. బుగ్గాని పల్లి R.S. కర్నూలు జిల్లా. (A.P.)
ఉచిత సాంకేతిక సలహాలకు:
సిమెంట్ సర్వీస్ బ్యూరో
"ది గ్రోవ్", జేనాంపేట
మద్రాస్-18 కి వ్రాయండి.

కనరా బ్రేక్ డ్రమ్ములు

వేగంగా అమ్ముడవుతున్నాయి. ఎందుకంటే అవి మేలైనవి, గొప్ప నైపుణ్యంతో చేయబడినవి.



చాలామంది కనరా బ్రేక్ డ్రమ్ములే కావాలని మరీ మరీ అడుగుతున్నారు. అవి సరిగా బ్రేకులు వేయడానికీ, బ్రేకు లైనింగులు అరిగిపోకుండా వుండడానికీ సహాయపడుతాయి.
కనరా బ్రేక్ డ్రమ్ములు కూడా—ప్రఖ్యాతి కెక్కిన, నమ్మకమైన కనరా స్ప్రింగులు, ఇతర ఆటో విడి భాగాలలాగ విశిష్టమైన లోహంతోనే తయారు చేయబడినవి. కనరా ఆటో భాగాలు జాగ్రత్తగా పరీక్షింపబడిన మంచి నరుకులతో—నియమిత విధానంలో పనిచేసే నవీనమైన లేథ్‌లమీద తయారుచేయబడినందున అవి చాలా ఖచ్చితంగా పనిచేస్తాయి. అవి ఎంత సున్నితంగా వుంటాయంటే—వాటిని అసలు యంత్రభాగాలతో మార్చివేసినా భేదం తెలియదు.

ది కనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్
కాలియర్‌వైల్ మంగళూరు-3.



CW 6076

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం కార్తీక బహుళపాడ్యమి

1970 నం. నవంబరు 14 శనివారం తి : బహుళ పాడ్యమి: వ.11 17. కృత్తిక : వ. 11.18, వర్జ్యం : రా. 3.00 మొదల 4.34 వరకు.

1970 నం. నవంబరు 15 ఆదివారం తి : బ. విదియ : వ 10 11 రోహిణి : వ. 10.52, వర్జ్యం : సా. 4.31 మొదలు 6.08 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తమ మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములు కౌంతేయ
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. కార్తీక బహుళపాడ్యమి
శనివారం

కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం

దేశంలో ప్రజాస్వామ్యానికి వచ్చిన సవాలును ఎదుర్కొనేందుకు ప్రజాస్వామ్య పక్షాల సమిష్టి కార్యాచరణను సాధించేందుకుగాను అవసరమైన యంత్రాంగాన్ని రూపొందించే అధికారాన్ని కాంగ్రెసు కార్యవర్గం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు ఇచ్చింది. ఇది ఎంతో ఉచితమైనదని అనివేరుగా చెప్పవలసిన పని లేదు. ఎందుచేతనంగా ఇప్పటి వరకు ఆయా పార్టీలు కట్టిన సంఘటనలు దెబ్బతిని పోయినాయి. కాబట్టి ఆ పద్ధతులను అనుసరించిలాభం లేదు. ఇప్పుడు ప్రజాస్వామ్య ధర్మాన్ని అవలంబించి వ్యవహరిస్తున్న పార్టీలను అన్నింటినీ కిట్టుకొని రావలసిన అవసరంఉంది. ఇందుకు సరియైన యంత్రాంగము,నిత్యముపర్చలు అనుసరించాలి అంటూవస్తూంటే వానిని తీర్చుకుంటూ ఉండటము ఇన్ని జరగవలసిఉంది. పైగా ఇటువంటి సమిష్టి కృషిలో చేతులుకలిపే పార్టీలు ఒకరిని ఒకరు మాట అనుకోకుండా, సాధ్యమైనంత వరకు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే ఒక కనీస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని వ్యవహరించవలసి గూడా ఉంటుంది.

ఇన్ని విషయాలుఆలోచించి కాంగ్రెసు కార్యవర్గం ఆ తీర్మానాన్ని చేసినట్లు తోస్తుంది. అంతేగాక, పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలు వచ్చేస్తాయన్ని అనుమానం గూడా కొందరిలో ప్రబలంగా ఉంది. ప్రధాన మంత్రి అయితే ఆ ఎన్నికలు ఇప్పుడు రావని చెప్పారుగాని, ఎప్పుడు వచ్చేది మాత్రం చెప్పడం లేదని, ఆ అవకాశాన్ని ఆమె తమ చేతుల్లోనే ఉంచుకుంటున్నారని అనేవాళ్లు ఉన్నారు. అందువల్ల గూడా అన్ని పార్టీలు ఈ రకం ఎన్నికలనుగురించిఅప్రమత్తంగా ఉండాలనుకుంటున్నాయి. అటువంటి ఎన్నికలే వస్తే, ప్రజాస్వామ్య పక్షాలుకలిసి పని చేయవలసిన అవసరం ఉన్నదని వేరుగా చెప్పనవసరం లేదు. 1967 ఎన్నికల అనంతరం దేశంలో పరిస్థితి ఆ విధంగా మారింది. ఆ తరువాత జరిగిన కొన్ని కొన్ని రాష్ట్రాలలోని ఎన్నికలు గూడా ఈ విషయాన్ని స్పష్టం చేశాయి.

ఒక్క ఇందుకోసమే గాక, దేశంలో పరిస్థితులు వ్యస్థం అయ్యేందుకు కూడా ప్రజాస్వామ్య పక్షాల సంఘటన అవసరం అవుతుంది. ఇప్పటి అరమరికలుగాని, పరస్పర అనుమానాలుగాని, సిద్ధాంత సంబంధమైన భేషజాలుగాని పెట్టుకొని లాభం లేదు. ప్రజాస్వామ్య ధర్మం అన్నది దేశంలో దెబ్బతింటే, ఏ సిద్ధాంతము ఏది యదు అందువల్ల దేశంవల్ల తమ కర్తవ్యం ఏమిటో ప్రతి ఒక్క ప్రజాస్వామ్య పక్షమూ నిర్ణయించుకోవలసిఉంది.

కొన్ని కొన్ని పక్షాలుకమ్యూనిస్టులలో ఒక వర్గం ప్రజాస్వామ్య ధర్మావలంబి అయి దోతున్నట్లు భావించడం కనిపిస్తున్నది. అంతకిన్నా అవసరమైన అలోచనకంటే కిటికీండదు కమ్యూనిస్టుల ఉపాయాలను వారిలో మార్పుగా వ్యాఖ్యానించ కూడదు. ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీల చరిత్రలో ఏ కాస్త పరిశీలించినా ఈ విషయం తేలుస్తుంది కాబట్టి ప్రజాస్వామ్య పక్షాలు ఇటువంటి విషయాలలో జాగ్రత్త వహించవలసిన అవసరం ఉంది.

ఇప్పుడు శ్రీ నిజలింగప్ప రూపొందించే యంత్రాంగం ఇటువంటి విషయాలనుగురించి గూడా చూడవచ్చు. ఏమైనా ఇప్పుడు కాంగ్రెసు కార్యవర్గం ఎవరికీ వ్యతిబంధకం కాని పద్ధతిని ఒక దానినిరూపొందించింది. ఈ ఎద్దేశ జయప్రదం అయ్యేట్లు చూడవలసిన బాధ్యత ఒక్క కాంగ్రెసు వారి మీద నేరాక, తక్కిన ప్రజాస్వామ్య పక్షాల మీద గూడా ఉంది. ఇన్ని పక్షాలతో సమిష్టి కార్యాచరణకు అవసరమైన అవగాహనను సాధించడానికి కొంతకిష్టం కావచ్చు. కాని దేశం ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా, ప్రజాస్వామ్య వాదులైన వారు కష్టాలను గణించక దేశానికి ఇత్వమైన మార్గాన్ని సాధించి పెటడానికి కర్తవ్యతా పరాయణులు కావలసిఉంది. అందుకు ఉపకరణంగా కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం సుష్టుగా ఉపయోగపడుతుంది.

దక్షిణ మధ్య రైల్వేచే బొగ్గు రవాణా

లక్ష్యానికి మించి జరిగినట్లు ప్రకటన

హైదరాబాదు, నవంబరు 13 : దక్షిణ మధ్య రైల్వే వారు కడచిన ఏప్రిల్ అక్టోబర్ మధ్య 7 నెలల కాలంలో రవాణా అయ్యే బొగ్గును (రైల్వే స్వంత ఉపయోగానికి తీసుకొనే బొగ్గును మినహాయించి) 4.5 లక్షల టన్నులు అధికంగా చేరవేసినట్లు ఒక పత్రికా ప్రకటనలో రైల్వే వారు తెలియ జేశారు.

1970—71 ఆర్థిక సంవత్సరానికి 3 లక్షల టన్నుల బొగ్గును మాత్రమే చేరవేయుటకు లక్ష్యంగా పెట్టుకోబడినది.

ప్రస్తుతం దక్షిణ మధ్యరైల్వే, సింగరేణి బొగ్గుగనులలో రోజుకు 00 వ్యాగనులు లోడ్ చేసే స్థితిలో ఉన్నది.

1970 ఏప్రిల్—అక్టోబర్ మధ్య 22.32 లక్షల టన్నులు బొగ్గును సింగరేణి బొగ్గుగనుల నుంచి యీ రైల్వేవారు తరలించారు.

కడచిన సంవత్సరం యిదే కాలంలో 19.26 లక్షల టన్నులు బొగ్గు తరలించబడింది.

రైల్వేవారు స్వంతానికి వినియోగించే బొగ్గు కాకుండా రెవిన్యూ సంపాదించిపెట్టే బొగ్గును లెక్కచేస్తే, పై 7 నెలల కాలంలోను14.9 లక్షల టన్నుల బొగ్గును తరలించినట్టు తెలియజేయబడింది.

సాధారణ వరకుల రవాణా కూడా, యీ సంవత్సరం చాలా ప్రోత్సాహకరంగా ఉన్నట్టు యీ ప్రకటనలో తెలియజేయబడింది.

ధన్‌బాద్‌లో నక్సలైటచే గాంధీ విగ్రహం ధ్వంసం

ధన్‌బాద్, నవంబరు 13 : పట్టణం నడిబొడ్డున ఉన్న మహాత్మాగాంధి విగ్రహం నిన్న తల భాగాన్ని ఎవరో విరగకొట్టారు.

విగ్రహ వేదికపై తారుతో నక్సలైట్ నినాదం వ్రాయబడి ఉంది.

గాంధి శతజయంతి సందర్భంగా క్రిందటి సంవత్సరం ఈ విగ్రహం నెలకొల్పబడింది.

నెహ్రూ ఆశయాలు - వైపరీత్యాలు

బ్రిటిష్ వాళ్లకి గాంధిగారు ఒక 'పజిల్'; అయోమయాడని వాళ్లనుకుంటూ వుంటే గాంధిగారి ఏకైక వారసుడు నెహ్రూ;; ఆయన బ్రిటిష్‌వాళ్లకేకాదు తన అనుయాయులకు ప్రజలకి కూడా ఒక "పజిల్; లాగే వున్నాడని ఒకచోట రాస్తాడు. ఈ పజిల్డ్ నెహ్రూనే 1919 సంవత్సరంలోనే గాంధిజీ తన వారసునిగా ఎంచుకున్నాడు. బహుశా గురువుగారు చేసిన ఆ పొరపాటు తాను చేయకూడదను కున్నాకోయేమో నెహ్రూజీ బహిరంగంగా తన వారసునిగా యెవ్వరిని ఎంచుకోలేదు.

గాంధిజీ భారతదేశ మానసిక స్వరూప సంస్కరణకు చేయదగినవి పూర్తిచేయకుండానే 'హత్య;గానిపడిన నెహ్రూజీ దేశం యొక్క భౌతిక స్వరూపం గురించి బ్రహ్మాండమైన కలలుగన్నాడు. వాటిని అంతవేగంగానూ అమలు చేసేయాలనుకున్నాడు! ప్రపంచాన్ని భారత దేశాన్ని దేశంలో వున్న మారుమూల కుగ్రామాన్ని కూడా ఒకే ఉదాత్తమైన స్థాయిలో దృక్పథంతో ఆలోచించాలనుకున్న నెహ్రూజీ ప్రజలకు వెంటనే ఒక పజిల్;గా ఒక మహత్తర 'విరోధాభాసం;గా కనబడలేదు దానికి కారణం ఆయన వ్యక్తిత్వానే వెలుగులాగా వేగంలాగా చైతన్యానికి చక్రాలొచ్చి పరిగెత్తినట్లు, పాదరసం మూడిన ముంతకురికే సంభ్రమంతో ఒక బ్రహ్మాండమైన సమ్మోహనమూర్తిగా నెహ్రూ ప్రజల మధ్య కదులాడుతూ వుండగా ఆయన తర్వాత? అన్న ప్రశ్న కాని ఆయన చేస్తున్నదేమిటి అన్న సందేహం కాని మామూలు ప్రజలకి యెవ్వరికీ కలుగలేదు. కలిగిన రామ్మనోహర్ లోహియా లాంటివారైనా వుంటే వాళ్లకు వింతనాపదేయాలు కూడా యిచ్చేసింది. ప్రజా ఏకం.

నెహ్రూగారుపోయి ఆరు వర్షాంతర్వత్సరాలు కూడా జరిగిపోయాయి. ఇంత అయినా ఆయన జయంతి బాలల దినోత్సవంగా చేస్తున్నారు. ఆయనున్నప్పుడూ అలాగే చేశారు. కాని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీగలో విద్యుత్ ప్రవహించినట్లు అంతర్లీనమైపోయి 17 సంవత్సరాలు స్వామ్యవాద ప్రజాస్వామ్యాన్ని, ప్రణాళిక బద్ధ ప్రగతిని ఎలా గెత్తివాటుతూ—పార్లమెంటరీ డెమొక్రసీ సమన్వార్థగానమ్ముతూ—ఏకచ్ఛత్రాధిపత్యంగా దేశాన్ని పాలించిన నెహ్రూ ప్రపంచ శాంతికి పడుంకట్టిన అగ్రగామి నాయకుడు. ఆసియా ఏమిక్తి ఉద్యమ రథసారథి—తటస్థ ప్రపంచాన్ని నుంచో పెద్ద రాజ్యంగా తయారు చేసి ప్రపంచ యుద్ధాన్ని శాశ్వతంగా తరిమేయాలనుకున్న కొండంత బలమున్న పిట్టంత మనిషి! ఆయనుద్దంతకాలం ఆయన గురించి మహోన్నతంగా ఆయనతో తమ అనుభవాలను గురించి అపురూపంగా చెప్పుకున్న మహానాయకులు చాలా మంది కూడా యివ్వాళలేరు. నెహ్రూజీ గురించి విపులులు అంచనాలు వేశారు. గాంధిజీ తరంలో ఆయన ప్రభావం దేశ స్వాతంత్ర్యోద్యమంలో 'ఆయుధాల' పోరాడిన మహనీయులు అనేక మంది నెహ్రూజీపై తమకు గల సందేహాల్ని దాచుకున్నారు. మంచి చెడుకున్నారు. చెడుఅనుకున్నదాన్ని దిగమింగారు. దానిక్కారణం కోట్లాదిగానాల భారతీయ ప్రజానీకానికి రథపతి రాఘవ రాజారాం; అన్న మంత్రాన్ని బోధించిన బాపూజీ— ప్రణాళికల పరిశ్రమలు దీర్ఘకాలిక పథకాలు—అంటూ దేనిమంతటా యంత్రాల జణం, జణ, ధ్వనులు మిన్నలుకున్న నెహ్రూజీని సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీ స్లోగన్‌ని కూడా ఒకే భక్తితో ఒకే ఆరాధనతో భారతీయ ప్రజలు స్వీకరించటమే. అందుకే బాలల దినోత్సవంగానే ఆయన పుట్టినరోజు పండుగ రాజేసింది. పిల్లలు మిఠాయిలు తింటారు. నెహ్రూ చాచా జై అంటారు. ఆయనేం చెప్పాడో వాళ్లకు అర్థంకావదు. అర్థంచేసే వాళ్లూ వుండరు. ఎందుకంటే నెహ్రూజీ ఆశయాలు సిద్ధాంతాలు అన్నీ కూడా 'జాతీయ స్వరూపాన్ని' ఇతరుల మనస్సు కందుంతవేగంగా శాస్త్రీయ సాంకేతిక పద్ధతుల్లో గగన మండలాన్ని తాకే భవనాలతో విదేశాలకు బంగీపెట్టే పారిశ్రామిక మత్తమదుదాయంతో నింపేయటమే. దాన్ని ఆచరణలో తెనిగించగల స్తోమతగలవాళ్లవరూ లేరు. ఆయన పనిపిల్లడిలా ప్రజలకు పెనపేసుకు పోయాడు. ప్రజలూ అంతే. అందుకనే చాచా నెహ్రూ జయంతి బాలల దినంగానే జరగటం సముచితమేమో అనిపిస్తుంది.

నెహ్రూజీ మామూలు వీధి మనిషి దృష్టితో భారత ఎలా కనపడుతున్నాడు? ఆయన ఈ దేశ భవుతిక స్వరూపాన్ని అమెరికా రష్యా జపాన్‌ల సమన్న స్థాయికి మార్చివేయాలనుకున్నాడు. అదెంతవరకు సాధ్యమైంది? అభివృద్ధి దేశాల పద్ధతులు ఇక్కడా నప్పుతాయనుకున్నాడు.నెహ్రూజీనిన భారతదేశంలో ఆయనున్నంతకాలం జరిగేగతుల్యంగా పరిగెత్తిన 'ప్రగతి' గుర్రాల కళ్లెం ఎలా బిగిస్తే, 'బండి' బోల్తా కొట్టకుండా వుంటుంది' అని ఆలోచించే తరుణంగా ఈ జరుంతిని ఎందరో మహానుభావులున్నారు అందులో కొందరైనా ఆలోచిస్తారా అన్నది సామాన్యని అనేదన.

జవహర్‌లాల్ నెహ్రూ హయాంలోకి కాంగ్రెసు పూర్తిగా వచ్చేవరికి దేశ స్వాతంత్ర్యం కోసం స్వరాజ్య సాధనకోసరం పోరాడే ఉద్యమ పార్టీకాటు. దేశంలో పార్లమెంటరీ డెమొక్రసీకి సారథ్యం వహించిన అధికార పక్షం అయింది. సామాజిక ఆర్థిక పథకాలు విధానాలు మరి ఒక పార్టీగా జాతీయ కాంగ్రెసు రూపొంది అమలులో పార్టీ విధానాలు సిద్ధాంతాలు రూపొందుణాపైనల లెక్కలకి ఇటికె మన్నం రాయి రూపాలికి మార్చిచూపవలసిన తరుణం ఆసన్నమయింది. ఆ సమయంలో నెహ్రూ స్వతంత్ర భారత విధాత అయినాడు. దేశం రిపబ్లిక్ కావటానికి ముందే స్వతంత్రవాదత దరిద్రనారాయణుని బంధువు గాంధిజీ— గాడ్సే తుపాకీముందుకు బలియైనాడు. పటేల్‌గారు రాజాలను, మహారాజులను, నవాబులను సోషలిజంలోకి డెమొక్రసీలోకి జాగ్రత్తగా గాలంవేసి లాగేశాడు, కాని దేశానికి ఉపద్రవంగా శరణార్థుల ప్రవాహం మన్నూనే వుంది. నెహ్రూగారు ప్రణాళికా సంఘం అధ్యక్షులైనాడు. విదేశీసహాయం విదేశీ ఋణం పట్టేశాం, 'ఏణం' దొరికిన దగ్గిరల్లా తేపటం సదులకు కట్టలు. గనులకు కర్మాగారాలు కట్టాలనుకుంటున్నాడు. ఆయన ప్రపంచంలో అరిచ విధానాన్ని, ఆసియాలో విముక్తి పోరాటాన్ని, దేశంలో జాతీయ సమైక్యతను పారిశ్రామిక వేగాన్ని జపించుతూనున్నాడు. పటేల్‌గారు కనుమూసిన దరిమిలా నెహ్రూ జీ ప్రజలచేత నాయకుడెన్నుకోబడాలి ప్రజల చేతనే "నాయకుడు లోలగింపబడాలి అన్నవాదాన్ని టెక్నికల్ బ్రాన్‌లో నుస్థిరం చేశాడు! రాష్ట్రాలు స్వయం స్వయప్తీకరణ భాషా ప్రాతిపదికి తప్పనిసరి అయినాయి. కాని దేశంలో రాజకీయ అస్థిరత్వంలేదు. రాజకీయ బృందాలు కాకుండా సిద్ధాంతాన్ని ఏక విశ్వాసాన్ని నిలిపోర్టీలున్నాయి. పైగా ఆ పార్టీల పైచేయిగా కాంగ్రెస్ దేశంలో అన్ని రాష్ట్రాల పరిపాలన పాస్త్రగతం చేసుకుని వున్నది.

ఆ రాష్ట్రాలలో నెహ్రూ గారి 'మాటలలోనే శతాబ్దాల సంప్రదాయాలకు సుదీర్ఘవుద్యానికి రికరికాల రజరికానికి బానిసత్వానికి బద్ధకానికి ఎతిరిపోయిన నిరక్షర కుక్షులు (దరిద్రనారాయణులు) వున్నారు. ఆయనే ఒకచోట రాస్తాడు. "మనకి సోషలిజం అంటే ఎలా ఒస్తుంది. ఎంపడంతా పంచేసుకోవాలి అంటే వున్న సంపదమీమున్నది? కనుక! దరిద్రం తప్ప. దాన్నే సమాంగాపంచుకోవాలి. అందుకనే మనం సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీలో సంపదకై పంచవర్ష ప్రణాళికల్లో పురోగమించాలి' అని.

వ్యాయంగా ఆవాడు కాంగ్రెసు పార్టీఆయన సత్సంకల్పాన్ని నిష్కల్మష హృదయాన్ని,ప్రజల సుఖంకోసం నెత్తురు చెమటా ఏకంచేసే త్యాగ నిరతిని వినియోగించుకొని వుండాల్సింది.

నిపుణుల సంఘాలు అనేకం చేయడం ఆచారమైపోయిన యీ పార్టీ ఆ రోజుల్లో భూసంస్కరణలను దేశమంతటా అమలు చేయగల రీతిలో రూపొందించి అధికార పార్టీ హోదాలో రాష్ట్రాలలో అమలు చేయించమని ప్రభుత్వాన్ని ఆదేశించవలసింది. ఇంగ్లీషులో ఆలోచించి యింగిలీషు దేశాల యంత్ర సామార్థ్యాన్ని పారిశ్రామిక ఎస్ట్లోయిట్‌మన్ దృక్పథాన్ని, సైన్సునీ, టెక్నాలజీని దేశంలో దేశ ప్రజల నిరక్షర కుక్షిలో నింపేయాలని కలలు గంటున్న దేశ ప్రజల ఏకైక ప్రియతమ నాయకుని ఆసరగా కాంగ్రెసు హైకమాండ్ ఇంగ్లీషు—హిందీ వివాదాన్ని గోరంత కొండంతలు చేయకుండా మొగ్గలోనే త్రుంచవలసింది. స్కూల్లో హిందీని లేదా ఇంగ్లీషుని ఆదేశ పూర్వకంగా ప్రవేశ పెట్టాల్సింది. నదీ నదాల వివాదాలపై ట్రిబ్యూనల్ లు జరిపించవలసింది. వాటిని అంతర్జాతీయ సమస్యలు చేయనక్కరలేదు. కాని నెహ్రూజీ ఒక్కడిదేబాధ్యత అన్నట్టు పార్టీ డీలరుకున్నట్టుంది.

నెహ్రూ దేశాన్ని ప్రేమించినంతగా పీరంతా నెహ్రూనిగాని దేశాన్ని గాని ప్రేమించలేదేమో.... పుష్కరాన్నర అయ్యేసరికి సమస్యలు గోరంతలు కొండంతలై పోయాయి. గ్రామంలోను కేంద్రంలోను పార్లమెంటరీ డెమొక్రసీని ఆదేశించి అమలు చేసిన నెహ్రూజీ ఉపకారాన్ని దరిద్ర నారాయణుడుసామాన్యమానవుడువాడుకోలేకపోయాడు. గ్రామం రాష్ట్రం సహాయం కోసం— రాష్ట్రం కేంద్రం సహాయం కోసం— కేంద్రం విదేశీ ఋణం కోసం చేజాచటం ఆర్థిక ప్రగతికి మారు పేరై పోయింది. హిందీ ఇంగ్లీషు సిగపట్లు పట్టుకున్నాయి. రాష్ట్రాల పరిహద్దులు వివాదగ్రస్తమైనాయి. చైనా నెహ్రూ ఆసియా నాయకత్వాన్ని 'మూకో' ప్రపంచ బ్లాకు సారథ్యాన్ని చేజిక్కించుకునేందుకే పంచశీల అంటున్నాడేమో అనుకున్నది. నెహ్రూ అసహ్యించుకున్న లంచగొండితనం, కులతత్వం వెల్లివిరిశాయి.

వీటి అన్నింటికన్నా ముందే జాతీయ సమైక్యతప్రాణే కాశ్మీర్‌లోఅంతర్జాతీయప్రాబల్యం వల్ల రక్తపాతం జరిగింది. తటస్థ విధానం కాశ్మీర్‌ను మండలికి తీసుకు పోయిందని కొందరనుకున్నారు— ఆక్రమిత కాశ్మీర్ అలాగే వున్నది.

ఇన్నీ ఇలా ఉండగా కాంగ్రెసు పార్టీ నెహ్రూ అనే కావలాదారు ఎంతటి తప్పు కుంటాడా? అవిభక్త హిందూ కుటుంబంలో లాగ కాట్లాడుకుని ఎవరికి దొరికింది వారు పట్టుకు వేరేకావరాలు పెట్టేద్దామా? అని చూస్తూ వున్నది. అంటే యీ లోపాల్నీ ఆశియా జ్యోతి, భారత సౌభాగ్య ప్రదాతగా వాసికెక్కిన నెహ్రూవల్ల మాత్రమే జరిగాయి అని ఏ చరిత్రకారుడూ అనలేడు. సామాన్య మానవుణ్ణి ఎంత గొప్ప నెహ్రూ విరోధియైనా అతడెంత రాజకీయ చాతుర్యం గలవాడైనా ఒప్పించనూలేడు.

తన వెంట రానున్న వారి శక్తి సామర్థ్యాలను—వెనుక దగా ముందు దగా బయట దగా లోపలదగాగా గల లోకం తీరును బేరీజు వేసి అంచనా వేయకుండా తీయని కలలుగంటూ దేశ సౌభాగ్యాన్ని ఆకాంక్షించిన నెహ్రూజీ—అంతటి మహా మేధావి అయి ఉండిన్నీ—తనతో సమంగా రాగలరనే భ్రమ పడ్డాడని మాత్రమే అంటారు.

మోతీలాల్, మహాత్మాగాంధి అనే రెండు మర్రివెట్ల నీడ ఆ ఇద్దరి ప్రేమను—ఒకరు తండ్రిగా, ఒకరు గురువుగా— పంచి యివ్వగా పొంది చైతన్యమూర్తిగా ఎదిగిన నెహ్రూజీ అంతర్జాతీయ దృక్పథాల ఊయలు, ఆకాశ హర్మ్యాల చిలవలు పలవలు వేసిన మహా పటుప్రక్షమై పోయాడు. ఆ బ్రహ్మాండమైన వ్యక్తిత్వం ముందు తతిమ్మా నాయకత్వం తతిమ్మా వ్యతిరేకత అంతా కూడా నూర్యుని ముందు దివిటీ అయిపోయింది!

నిజమో అబద్ధమో తెలియదుకాని నెహ్రూజీలో వేచి ఉండగల నిగ్రహం లేమిని, ఆయన తొందరపాటును కోపిష్టి తనాన్ని చిరాకు తత్వాన్ని సూచించటానికి ఒక అమెరికన్ వ్యాసకర్త లోగడ యిలా రాశాడు.

నెహ్రూజీ మేనకోడలు పెళ్లికి వెళ్లాడట. ఆయన మేనకోడలు అదగా పెళ్లి కూతురు కేక్‌ను కోసే కార్యక్రమం ఎప్పటికీ ప్రారంభం కావటం లేదట! చిరాకెత్తిన జవహర్‌లాల్ ఆ కేక్‌ను తానే కోయటం ప్రారంభించాడట! యిది చూసి అతని సోదరి గోలపెట్టేందట! అటువంటి అదుర్దాగల వ్యక్తి ఆయన. దేశ ప్రగతి విషయంలో కూడాఒక్కొక్కసారి ఆయన యిలాగే ప్రవర్తించి తతిమ్మా నాయకులు తమ కూడా రాగలస్థాయిని శక్తినీ పుంజుకునేలోగానే తానే ముందుకు దూకేసి వెళ్లిపోయాడేమోననిపిస్తూంటుంది!

క్లాస్ ఎలిమినేషన్‌ను క్లాస్ వాగ్ థియర్‌ని కాదంటూకార్ల్ మార్క్స్‌నీ,గ్రామసరిశ్రమని, చేతి పరిశ్రమనీ కాదని రాక్షసీ ఫ్యాక్టరీలలో నే దేశానికి విడుగర చూస్తూ గాంధీగారి అడుగు జాడలనూ - నాస్తికుణ్ణి అంటూ శంకరాచార్యుని భగవత్ గీతను రామాయణ భారతాలను నెత్తిన మోసుకు తిరుగుతూ దేశాన్ని ఒక త్రాటిన నడిపించ గల నెహ్రూ శాంతి కపోతాల నెగురవేసిన ఏకైక శిల్పమానవుడు. మతం సంప్రదాయం అతని యిన్ హిబిషన్‌లు సైన్సు టెక్నాలజీ అతని ఎగ్జిబిషన్‌లు కళాకారుడు కవి భావుకుడు రాజకీయవేత్త అయి ఉండికూడా హిందీహిందీభాయి భాయి అన్న నినాదాన్ని మనసా నమ్మాడు. అందుకే 62 దురాక్రమణలో మనిషి షాక్ తిన్నాడు. సరిహద్దులో ఏపాటి యుద్ధ పరికరాల బలమున్నదో మన వాళ్లకి తెలియనట్లు— ప్రజల ఎదుటకు వచ్చి కమ్ వాట్ మే..మనం చైనావాళ్లను అవలీలకి నిరేస్తాం అంటూ గర్జించాడు. అయినా ఆయన మహాయోధుడు.

భవుతిక వాదియా? ప్రవచ్చన్న హైందవుడా? ప్రపంచ పౌరుడా? భారతీయపౌరుడా? నిరంకుశుడా? పసిపాపలాంటి నిష్కల్మష హృదయుడా? నెహ్రూ దేశ ప్రగతిని ప్రజల ఆత్మగౌరవాన్ని భవుతిక సుభాన్ని కోరిన ఆదునిక ప్రణాళిక కర్తనా? చైద్యుక్తిక దోరణిని ప్రపంచ తీరుకి, ఆశకి అవకాశానికి మధ్య నలిగి పోయిన చైతన్యమూర్తియా? విరోధాభాసంగా ఒక పజిల్‌గా సామాన్య మానవునికి ఒ ఏడాది కోయేదాది అగుపడుతూ ఉన్న నెహ్రూజీని అధ్యయనం చేసి మననం చేసుకోవలసిన తరుణం నాయకులకు గాక స్వయం ప్రేరణ ఆత్మ వివేకం పొందుతూ వున్న మామూలు భారతీయునికి ఎక్కువ అవసరంగా తోస్తున్నది.

నెహ్రూజీ భారత్‌ను కనుగొన్న తరువాత డిస్కవరీ ఆఫ్ ఇండియా రాశాడు. అది ఆయనకు గల అపార దేశభక్తికి మాత్రమే గాక ఆయనలో కలిగిన మార్పులకు కూడా ఒక నిదర్శనం. ఇప్పుడు నాగ్గాన ప్రణాళికలో కూరుకు పోయి ఉన్న భారత్ డిస్కవరీ ఆఫ్ నెహ్రూ కోసరం పూనుకుంటే తప్ప బండీ సజావుగా ముందుకి పోదు.

—కిరణ్.

రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్ పద్ధతిలో మార్పు

లోక్‌సభ నిబంధనల సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 13 : రాజ్యాంగ సవరణ బిల్లుపై ఇకమీదట లోక్‌సభలో వోటింగ్ పద్ధతిలో మార్పు తీసుకురావాలని లోకసభ నిబంధనల సంఘం నిర్ణయించింది. ఇప్పటి వరకు సభ్యుల స్థానాలవద్ద గల ఒక మీటా నొక్కటం ద్వారా సభ్యులు బిల్లుకు అనుకూలంగానో వ్యతిరేకంగానో వోటు చేసేవారు ఇకపై వారికి సరఫరా చేయబడే కాగితాలపై రాజ్యాంగ సవరణ బిల్లుకు అనుకూలంగానో ప్రతికూలంగానో వారు వోటు నమోదు చేయవలసి వుంటుంది.

లోక్‌సభలో నిన్న శ్రీ సురాజ్‌భాన్ ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లు పై వోటింగు జరిగే సమయంలో అధ్యక్షస్థానంలోగల శ్రీ పి. కె. వాసుదేవనాయర్ పై విషయాన్ని ప్రకటించారు.

పోయినసారి లోకసభ సమావేశాలలో భరణాల రద్దు బిల్లు పై వోటింగ్ జరిగినప్పుడు మీటను నొక్కటం ద్వారా వోటు నమోదు చేసే యంత్రం సరిగా పనిచేయలేదని కొందరు సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయం దృష్ట్యా ఈ నిర్ణయం చేయబడినట్లు గూడా ఆయన అన్నారు.

ఆ వెంటనే కొందరు సభ్యులు లేచి ఇలా వోటింగ్ పద్ధతి మార్చవలసిన అవసరమేమీ లేదని ప్రతిఘటించారు. ఇలా మార్చుచేయటం సభ్యులపై దురుద్దేశ్యాలను అంగట్టటమేనని ఇటువంటి నిర్ణయం చేసే హక్కు నిబంధనల సంఘానికి లేదనీ గూడా వారు అన్నారు.

అప్పుడు సూరజ్‌భాన్ బిల్లుపై వోటింగ్ మామూలు పద్ధతిలోనే అంటే మీట నొక్కటం ద్వారా జరుగాలా అక్కరలేదా అని శ్రీ నాయర్ సభ్యుల అభిప్రాయాలు సేకరించి తదుపరి మీట నొక్కే పద్ధతిలోనే జరుగాలని ఆదేశించారు.

—:o:—

న్యూఢిల్లీ, నవంబరు 13 : భారతదేశం ఎందర్నించవలసిందిగా ప్రధాని శ్రీమతిగాంధిసహా అధ్యక్షునికి చిలీ కొత్త అధ్యక్షుడు డాక్టర్ సాల్వడార్ ఆలాంగో అభినందించారు.

ప్రధాని తరపున రాజస్థాన్ మంత్రి శ్రీ బరఖతుల్లాఖాన్ ఈ అభ్యర్థనాన్ని చిలీ అధ్యక్షునికి అందజేశారు.

బెంగాలలో భూపరిమితి

15 ఎకరాలుగా

కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 13 : పశ్చిమ బెంగాల్‌లో వ్యవసాయ భూముల గరిష్ట పరిమితి 15 ఎకరాలుగా వుండాలని కేంద్ర మంత్రి వర్గం నిన్న నిర్ణయించింది.

వ్యవసాయ భూముల గరిష్ట పరిమితి 25 ఎకరాలుగా వుండేటట్టు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ముసాయిదా బిల్లును కేంద్రమంత్రి వర్గం పరిశీలించి పై నిర్ణయంగైకొన్నది. ఇలాగే గరిష్ట పరిమితిని నిర్ణయించేటప్పుడు భార్య భర్త, పిల్లలు ఒక యూనిట్‌గా పరిగణింపబడుతారు.

—:o:—

సభలు-సమావేశాలు

14వ తేదీ సాయంత్రం గం. 5.30లకు విజయవాడలోని భారత—సోవియెట్ సాంస్కృతిక సంఘ కార్యాలయం—విజయా ట్యుటోరియల్ బిల్డింగ్— లో స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి జరుగుతుంది.

• • •

విజయవాడ నటరాజ కళామండలి ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘ రిఫార్మరీ థియేటర్—హైదరాబాదు వారు 15వ తేదీ సాయంత్రం వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో మహ్మద్ బీన్‌తుగ్లక్ నాటకం ప్రదర్శిస్తారు.

• • •

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ రేట్ పేయర్లు అసోసియేషన్ కార్యవర్గ సమావేశం గుంటూరులో శ్రీ నడింపల్లి నరసింహారావుగారి అధ్యక్షతనం జరుగుతుందనీ, డిసెంబరు నెలలో ఆంధ్రప్రదేశ్ రేట్ పేయర్ల ప్రత్యేక మహాసభ జరుపు విషయం ఈ సమావేశంలో నిర్ణయింపబడుతుందనీ ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ప్రకటిస్తున్నారు.

దినఫలం

మూతన వ్యవహారాలు నవంబరు 14 శనివారం తిథిమంచిది. మధ్యాహ్నం గం.11—18 వరకువిష్టక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 15 ఆదివారం మంచిది. ప్రయాణాలకు: నవంబరు 14 శనివారం తిథి మంచిది. మధ్యాహ్నం11—18 వరకు విష్టక్షత్రం మంచిది కాదు. (ధ్వజయోగం మంచిది) తరువాత సామాన్యం (శివప్రియోగం మంచిది) 15 ఆదివారం తిథిమంచిది ఉదయం గం.10—50 వరకు విష్టక్షత్రం సామాన్యం (ధ్రువయోగం మంచిది) తరువాత మంచిది (సౌమ్యయోగం మంచిది) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జ్యోతిషరత్నం : నవంబరు 14 శనివారం వృత్తి వ్యాపారాల్లో ఆదాయవ్యయాలు రెండూ కూడా పెరుగుతాయి. పిల్లల మీద ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. ప్రయ

ప్రజాస్వామ్య పక్షాలతో సన్నిహిత సహకారం: సంస్థా కాంగ్రెసు నిర్ణయం

కేంద్ర, రాష్ట్రస్థాయిల్లో చర్యలు తీసుకొనడానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు అధికారం

న్యూఢిల్లీ, నవంబరు 13: రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి వచ్చిన నష్టాలను గట్టిగా ఎదుర్కొనడానికి అన్ని ప్రజాస్వామ్య పక్షాల సమైక్య చర్యకు వీలైనంత హెచ్చు అవకాశాలను సాధించడానికి అవసరమైన చర్యలను తీసికొనడానికి తమపార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు సంస్థా కాంగ్రెసు కార్యవర్గం అధికారం ఇచ్చింది.

ఇతర ప్రజాస్వామ్యపక్షాలతో సన్నిహిత సహకారం పాటించాలన్న అభిప్రాయాన్ని కార్యవర్గం ఆమోదించింది.

నిన్న ఉదయం, సాయంకాలం జరిగిన కార్యవర్గ సమావేశంలో పాత్రు సమస్యపై దీర్ఘ చర్చ జరిగింది. అనంతరం శ్రీ నిజలింగప్పకు కార్యవర్గం యీ అధికారాన్ని యిచ్చింది.

కార్యవర్గం ఒక చిన్న తీర్మానాన్ని మాత్రమే పత్రికలకు విడుదల చేసింది. కార్యవర్గ నిర్ణయాన్ని అఖిలభారత స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలలోను అమలు చేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని శ్రీ నిజలింగప్ప రూపొందించగలరని యీ తీర్మానంలో పేర్కొన్నారు.

గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన కొందరు ప్రముఖ పార్లమెంటు సభ్యులు పాత్రుకు వ్యతిరేకంగా బహిరంగ తిరుగుబాటు చేసిన పరిస్థితులలో కార్యవర్గం పాత్రు సమస్యను గురించి చర్చించింది.

ఈ పాత్రు విషయంలో మైసూరులోని పార్టీ నాయకులు కూడా సొంత అభిప్రాయాలతో ఉన్నారు. తమ రాష్ట్రంలో ఈ పాత్రు అవసరంలేదని వారు భావిస్తున్నారు.

పార్లమెంటులో ప్రజాస్వామ్య పక్షాల యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటుచేసే ఉద్దేశాన్ని వివరించారా అన్న ప్రశ్నకు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌ఆలీ బదులు చెబుతూ ఆ విషయం చర్చలో ప్రస్తావనకు వచ్చిందని చెప్పారు.

అన్ని ప్రజాస్వామ్య పక్షాల మధ్యన ఇది వరకే సహకారం ఉన్నదని ఆయన అన్నారు. అయితే, పార్లమెంటులో యీ యంత్రాంగాన్ని పటిష్టం చేయవలసిన అవసరం ఉన్నదని భావించే పక్షంలో, యీ విషయంలో శ్రీ నిజలింగప్ప అవసరమైన చర్యలను తీసికోగలరని చెప్పారు.

ప్రజాస్వామ్యానికి వివిధ వర్గాలనుంచి ముప్పున్న అత్యంత ప్రమాదకర పరిస్థితి దృష్ట్యా కార్యవర్గం యీ సమస్యపై తీర్మానాన్ని ఆమోదించినట్లు శ్రీ సాదిక్‌ఆలీ తెలిపారు.

జాతీయ "కిష్కింధా వనం" ఏర్పాటుకు విజ్ఞప్తి

హొస్పేట, నవంబరు 13: విజయనగర్ పై జరిగిన 5 రోజుల సదస్సులో జాతీయ ఉద్యాన వనాల నమూనాలో కిష్కింధా రాష్ట్రీయ వనం ఒక దానిని వెంకొల్పాలని తీర్మానించడం జరిగింది.

ఈ సదస్సు 5 రోజుల పాటు జరిగింది. ఇందులో దక్షిణాదికి డక్కన్ పీట భూమి ప్రాంతానికి చెందిన అనేకులు పురాతన, శాస్త్రజ్ఞులు చరిత్రకారులు పాల్గొన్నారు.

ఈ కిష్కింధావనంలో తుంగభద్రకు యిరువైపుల గల విజయనగర సామ్రాజ్య శిథిలాలు యితర సాంస్కృతిక స్మారక చిహ్నాలు చేరి వుండాలని ఆ తీర్మానం కోరింది.

విజయ నగర సామ్రాజ్య స్మారక వనం కాగల యీ జాతీయ పార్కును రూపొందించేందుకు నిపుణుల అభిప్రాయం తెలుసుకోమని కూడా యీ సదస్సు కోరింది. ఈ సదస్సును మైసూరు విశ్వ విద్యాలయ విశాఖ సంఘం, ధార్వార్ కర్ణాటక విశ్వ విద్యాలయ చరిత్ర శాఖ వారు కలసి నిర్వహించారు.

—:o:—

డిశంబర్ 7న యు. పి. శాసనసభ

లక్నో, నవంబరు 13: ఉత్తరప్రదేశ్ శాసనసభ డిశంబరు 7న సమావేశం కావాలని గవర్నర్ ఆదేశించినట్లు నిన్న అధికార పూర్వకంగా ప్రకటించారు.

అస్పృశ్యత పాటిస్తే కఠిన శిక్ష

ప్రభుత్వం బిలును రూపొందిస్తున్నటు రాజ్యసభలో న్యాయశాఖామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13: అస్పృశ్యతను పాటించేవారికి కఠిన శిక్షను విధించడానికి తలపెట్టిన ఒక బిల్లును ప్రభుత్వం రూపొందిస్తున్నదని నిన్న రాజ్యసభలో న్యాయ, సాంఘిక భద్రత శాఖల మంత్రి శ్రీ కె. హనుమంతయ్య వెల్లడించారు.

షెడ్యూల్డు తరగతుల, షెడ్యూల్ కులాల కమీషనర్ సమర్పించిన వివేదికలపై జరిగిన చర్చకు శ్రీ హనుమంతయ్య జవాబిస్తూ యీ రెండు తరగతుల రక్షణకు సంబంధించి రాజ్యాంగం నిబంధనలను అమలుజరపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. హరిజనుల అభివృద్ధికి సంబంధించిన రాజ్యాంగ నిబంధనలను అమలుజరపక పోతున్నందుకు చర్చలో పాల్గొన్న సభ్యులు విచారాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో అస్పృశ్యతను ఇంకా పాటిస్తున్నారని కూడా ధ్వనించారు.

శ్రీ హనుమంతయ్య మాట్లాడుతూ, వివిధ శాఖలలోను, సంస్థలలోను ఉద్యోగాలలో హరిజనులకు కేటాయించిన 15 శాతం కోటా పూర్తిగా అమలు జరుగుతున్నదీ, లేదీ పరిశీలించడానికి ఒక్కొక్క స్థాయిలో సలహా సంఘాన్ని ఏర్పాటుచేయాలనీ, ఈ సంఘాలలో కనీసం ఒక హరిజన్ ఉండాలనీ అన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లోను, రాష్ట్ర సర్వీస్ కమీషన్‌లలోను, పార్లమెంటరీ సంఘాలలోను షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తరగతులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన సూచించారు. తమ శాఖపై ఉద్యోగ నియామకాల శాఖకు ప్రధాన మంత్రి తీసుకున్నారనీ, సర్వీసులలో ప్రధాని హరిజనులకు న్యాయం సమకూర్చగలరనే ఆశిస్తున్నానని శ్రీ హనుమంతయ్య చెప్పారు.

హరిజనుల పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు చాలకపోయినా, అనేక చర్యలను తీసుకున్నదనీ, అన్నారు. మెట్రిక్ తరువాతి తరగతులలో చదువులకు హరిజనులకు 1948—49లో 647 ఉపకార వేతనాలు మాత్రం ఇవ్వగా, 69—70 లో 43245 ఉపకార వేతనాలు ఇచ్చారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి 1966 వరకు భూములులేని హరిజన కార్మికులకు 39 లక్షల ఎకరాల భూమి కేటాయించారన్నారు. 1965 66 లో పంపిణీ చేసిన పదిలక్షల ఎకరాలలోను హరిజనులకు 3 లక్షలకు పైగా ఎకరాలు యిచ్చారన్నారు. వివిధ రాష్ట్రాలలో హరిజనుల కోసం రిజర్వు చేసిన భూముల వివరాలను కూడా ఆయన సమర్పించారు.

—:o:—

అంతా ఓటుచేసినా వీగిపోయిన రాజ్యాంగసవరణబిలు

న్యూఢిల్లీ, నవంబరు 13 నిన్న లోక్ సభలో హాజరయిన 91 [illegible] లంగా కోటు చేసినవటికీ, ఒక అనధికార రాజ్యాంగ సవరణ [illegible] గిపోయింది.

జనసంఘం [illegible] ప్రతిపాదించిన యీ బిల్లును గత సమావేశములో పార్టీకంగా చర్చించారు. లోక్‌సభలోను, రాష్ట్ర శాసనసభలలోను షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు రిజర్వేషనులకు సంబంధించిన 330,332 రాజ్యాంగం అధికరణలను సవరించడానికి యీ బిల్లు ఉద్దేశించబడింది. ఈ తరగతుల జనాభాకు ఒక స్థానం కన్నా తక్కువ మాత్రమే ఇవ్వవలసి ఉన్నా, వారికి ఒక స్థానం ఇవ్వాలని యీ సవరణలో కోరారు.

ఈ బిల్లును సభలోని వివిధ పక్షాలవారు సమర్థించారు. న్యాయశాఖ సహాయమంత్రి శ్రీ జగన్నాథరావు చర్చకు సమాధానమిస్తూ యీ బిల్లును సూత్రప్రాయంగా వ్యతిరేకించలేదు.

లోక్‌సభ మొత్తం సంఖ్యలో మెజారిటీ సభ్యులు, సభకు హాజరైనవారిలో మూడింట రెండు వంతులమంది కోటు చేసినప్పుడు మాత్రమే రాజ్యాంగ సవరణ బిల్లు నెగ్గుతుంది.

మంత్రి శ్రీ జగన్నాథరావు మాట్లాడుతూ, యీ సవరణ ఆమోదించబడితే కొన్ని చిక్కులు సంభవించే అన్నారు.

కేంద్రపాలిత ప్రాంతమైన గోవా, డయ్యూ, డామన్‌లలోని సుమారు అరలక్షమంది జనాభాకు లోక్‌సభలో రెండు జనరల్ సీట్లు ఉన్నాయి. ఈ ప్రాంతాలలో షెడ్యూల్డు తరగతుల జనాభా సుమారు 24 వేలు; షెడ్యూల్డు తెగలవారు సుమారు 4 వేల ఉన్నారు.

ఈ సవరణ ఆమోదించబడితే ఈ ప్రాంతం లోక్‌సభ రెండు సీట్లు, రిజర్వు సీట్లు అవుతాయి. మిగిలిన జనాభా చాలా హెచ్చుగా ఉన్నా జనరల్ సీటు ఉండదు. ఇలాంటి చిక్కు ఇతర కేంద్రపాలిత ప్రాంతాలలోకూడా రాగలదనీ, పైగా లోక్‌సభలో యీ రెండు జాతులవారికి లొమ్మిదేసి స్థానాలను హెచ్చించవలసి ఉంటుందనీ, ఈ చిక్కువల్లనే తాము యీ సవరణను ఆమోదించలేకపోతున్నామనీ మంత్రి అన్నారు. ఈ వర్గాలకు ప్రాతిపదికన విషయాన్ని 1971 జనాభా లేకరణ తరువాత నియమించబడే నియోజకవర్గాల నిర్ణయకసంఘానికి వదలి వేయాలన్నారు.

—:o:—

పారిస్‌లో నిక్సన్ విమానానికి జాగు

పొడ్గార్ని విమానం దిగుతున్న సందర్భంలో

పారిస్, నవంబరు 13: సోవియట్ అధ్యక్షుడు నికొలయ్‌పోడ్గార్ని విమానానికి అవరోధం కలుగుతుందన్న వార్తవిని అమెరికా అధ్యక్షుడు రిచర్డ్‌నిక్సన్ తాను ప్రయాణం చేస్తున్న విమానం ఆలస్యంగా ఆర్లీ విమానాశ్రయంలో దిగాలని ఫ్రెంచ్‌తోచెప్పారు.

ఫ్రెంచి మాజీ అధ్యక్షుడు డిగాల్ అంత్యక్రియలకు సోజరు కావడానికి పెక్కుదేశాల అధినేతలతోపాటు పోడ్గార్నీ, నిక్సన్‌లుకూడా పారిస్ వచ్చారు.

నిక్సన్ విమానం గగనంలో 45 నిముషాల పాటు పరిభ్రమణలు చేసిన తర్వాత ఆర్లీ విమానాశ్రయంలో దిగింది.

సోవియట్ అధ్యక్షుడు పోడ్గార్నీక్రెంచి అధ్యక్షుడు, ప్రధాని ప్రభృతులు రాజలాంచనాలతో స్వాగత మిచ్చారు.

డిగాల్ అంత్యక్రియలకు 80 దేశాల నుంచి అధినేతలు వచ్చారు.

—:o:—

డిగాల్ అంత్యక్రియలు

కొలంబిదెడ్స్, నవంబరు 13: ఫ్రెంచి మాజీ అధ్యక్షుడు జనరల్ డిగాల్ భౌతిక దేహానికి నిన్నటిరోజు సరిలో ఖననసంస్కారం జరిగింది.

శ్రీమతి గాంధి తిరుగుప్రయాణం వాయిదా

భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పారిస్ నుంచి శనివారం ఉదయానికి ఢిల్లీకి తిరిగి వస్తారు. శ్రీమతి గాంధి నేట ఉదయానికి ఢిల్లీ తిరిగి రావలసివున్నది కాని శుదిక్షణంలో ప్రయాణ కార్యక్రమం మార్పు చేయబడింది.

సాగర్ ఆయకట్టులో మెట్ట పంట: 3 లక్షల ఎకరాలకు నీరు సప్లయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 13: నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతంలో ఎన్నో మార్చి నెలాఖరు వరకు మెట్ట పంటలను సందించేందుకు మూడు లక్షల ఎకరాలకు నీటి సరఫరా జరుగగలదని గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం నిన్న చెప్పారు.

కలెక్టర్ కార్యాలయంలో జరిగిన నాగార్జునసాగర్ ఇరిగేషన్ సభకు శ్రీ వెంకటరత్నం అధ్యక్షత వహిస్తూ, అనధికార పూర్వకంగా సాగుచేసే వారిపై పెనాల్టీలను విధించవలసి వచ్చినా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లను తమ సీల్దార్లను ఆదేశించారు. రెండవ పంటక్రింద మెట్ట పంటలను సాగు చేయదలచిన రైతులు నీటిసరఫరాకు యీ నెల 21వ తేదీ లోగా తహసీల్దార్‌కు, పబ్లిక్ వర్క్సుశాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌కు దరఖాస్తు పెట్టుకోవాలి.

శాసన సభ్యుడు శ్రీ వి. గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ గత సంవత్సరం అక్రమ సాగుపై విధించిన పెనాల్టీలను రద్దు చేయాలని సూచించారు.

అద్దంకి, కొండవీడు, చిరుమామిళ్ళ మేజర్ కాల్వలను రెండవ పంటకు మూసివేయవచ్చునని తెలుస్తున్నది.

ప్రత్యేక కలెక్టర్ శ్రీ టి. లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ కాల్వల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. వి. రావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. సత్యనారాయణ రావు, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎం. వి. నటరాజన్, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎం.వి. భాస్కరరావు, ఇతర రెవిన్యూ, పి. డబ్ల్యు. డి. అధికారులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

త్రిపురలో కొత్త కాంగ్రెసుకు 12 మంది రాజీనామా

అగర్తలా, నవంబరు 13: త్రిపుర కొత్త కాంగ్రెసులోని అసమ్మతి వర్గీయులు 12 మంది పార్టీ సభ్యత్వానికి నిన్న రాజీనామా చేశారు. వీరిలో ఎనిమిదిమంది శాసనసభ్యులు, ఇద్దరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, ఒక ఎ. ఐ. సి. సి. సభ్యుడు, ఒక ట్రేడ్ యూనియన్ నాయకుడు ఉన్నారు.

తమ రాజీనామా పత్రాలను పార్టీ అధ్యక్షుడు శ్రీ జస్టిస్‌వర్మకు పంపామని అసమ్మతివర్గం ప్రతినిధి ఒకరు నిన్నటియక్కడ పత్రికలవారితో చెప్పారు.

—:o:—

లైసెన్సుల సంజూరులో కొత్త విధానం

న్యూఢిల్లీ, నవంబరు 13: గుత్తపెట్టుబడుల నిరోధక సంఘం అనుమతికి లోబడి మాత్రమే లైసెన్సులకు అనుమతి పత్రాలు పొందిన వారికే, ఇతర దరఖాస్తులకు లైసెన్సులు ఇవ్వడం జరుగుతుంది.

కేంద్రమంత్రివర్గం నిన్నటియక్కడ సమావేశమై, గుత్తపెట్టుబడులను నిరోధించడానికి వీలుగా పై పద్ధతి అనుసరించడం యుక్తమని అభిప్రాయ పడినట్లు తెలియవచ్చింది.

గుంటూరు జిల్లాలో పశువుల దాణా ఫ్యాక్టరీ

కొల్లూరులో పాల శీతలకేంద్రాన్ని ప్రారంభిస్తూ శ్రీ కాకాని ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

కొల్లూరు, (గుంటూరుజిల్లా) నవంబరు 13: పశువుల మిశ్రమ దాణాను తయారు చేయడం కోసం ఇకముందు ప్రతిరెండు జిల్లాలకు కలిపి ఒక కర్మాగారాన్ని నెలకొల్పుతాము, ఒంగోలు, గుంటూరు జిల్లాలకు కలిపి గుంటూరుజిల్లాలో ఇటువంటి కర్మాగారాన్ని ఏర్పాటుచేస్తామని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక పిడివర్గిశమ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నిన్న సాయంకాలం ఇక్కడ ప్రకటించారు.

ఇక్కడ రు. 1,71,000ల ఖర్చుతో నిర్మించిన పాల శీతల కేంద్రానికి శ్రీ కాకాని ప్రారంభోత్సవం చేశారు. సభకు చేనేత, సహకార చక్కెర మిల్లుల శాఖ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ కాకాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పాల సేకరణకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని, గ్రామాలలో లభ్యమయ్యే పాలన్నింటినీ తీసుకుంటామని అన్నారు. 6 శాతం లోపు వెన్నగల పాలను తీసుకోలేమన్నారు. రవాణా వాడ్లీలు లీటరుకు రెండు పైసలు ఇచ్చే విషయాన్ని పరిశీలించగలమన్నారు. పాడి గేదెలను కొనడానికి రైతులకు వారి ఆస్తి పూచీపై ఆర్థిక సహాయాన్ని బ్యాంకుల ద్వారా చేస్తున్నామన్నారు. ఎలాంటి ఆస్తి లేనివారికోసం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటుచేసి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, గుంటూరుజిల్లాలో కూడా ఇలాంటి సంఘాలు ఏర్పాటవుతాయని ఆయన అన్నారు.

వ్యవసాయదారులకు సహకార చేసే విద్యుచ్ఛక్తికి ఎక్కువ రేట్లను వసూలు చేస్తున్న మాట నిజమేనని ఆయన ఒప్పుకున్నారు. అయితే రైతులపై అదనపు వాడ్లీ విధించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు.

దాళ్వాను వదలకండి

దాళ్వాసంట వల్ల లాభంలేదు. వాటిని వదలుకోండి. వరి, పేరుశనగ వంటి వాణిజ్య పంటలను వండించండి, బాగా లాభం పొందండి అని శ్రీ కాకాని రైతులకు సలహా యిచ్చారు.

శ్వేత విప్లవం

మంత్రి శ్రీ అనగాని మాట్లాడుతూ వ్యవసాయ విప్లవం వాణిజ్యపంటల విషయంలో విజయవంతం కాలేదన్నారు. ఈనాడు మనరాష్ట్రంలో శ్వేత పాల విప్లవం వచ్చిన దన్నారు.

కాకానికి బిరుదు

కాకానికి శ్వేత విప్లవ పితామహ అనే బిరుదాన్ని ఇస్తున్నామని ఆయన ప్రకటించారు. విరుపేదలకు పాడి గేదెలను పంచిపెట్టాలన్నది ప్రభుత్వ సంకల్పమని ఆయన చెప్పారు.

పాలకమిషనర్ శ్రీ ఎ. ప్రభాకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ పాడిపరిశ్రమ అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటుచేయాలను కొంటున్నామన్నారు. రోజుకు లక్ష లీటర్లు పాలను సేకరించే రోజు దగ్గరపడుతోందన్నారు. 1971—72లో 21 గ్రామీణ పాడి కేంద్రాలను పెట్టాలనుకొన్నామన్నారు. పంజాబ్‌లోకన్నా ఆంధ్రలో పాలకు ఎక్కువ ధర ఇస్తున్నామన్నారు.

6 శాతం వెన్నతో కూడిన పాలు

విజయవాడ తదితర ప్రాంతాలలో 6 శాతం వెన్నతో కూడిన పాలను లీటరుకు రు. 1.45 కి సప్లయి చేయగలమని ఆయన ప్రకటించారు.

కొల్లూరు పాలశీతల కేంద్రం సావనీర్‌ను ఈమని సమితి అధ్యక్షుడు శ్రీ బి. గోపాలరెడ్డి ఆవిష్కరించారు. కొల్లూరు సర్పంచ్ శ్రీ కాసరనేని ఆదినారాయణ స్వాగతం పలికారు. శ్రీయుతులు వెనిగళ్ల జనవయ్య, భాగవతుల మధుసూదనశర్మ, తుమ్మల సుబ్బయ్య, అవుతు రామిరెడ్డి, ఎల్. సూర్యనారాయణ మంత్రులకు స్వాగత వచనాలు సమర్పించారు.

శాసనసభ్యులు శ్రీ యుక్కపాటి వెంకట్రావు పశుగ్రాసాన్ని విరివిగా సరఫరా చేయాలని, పంటలకు, పశువులకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య గుంటూరు జిల్లాలో పాల ఫ్యాక్టరీని నిర్మించాలని, పాలలో నల్ల పురుగు చొచ్చడానికి వీలుగా దార్వాన నిలిపివేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు శ్రీ చింతమనేని భావయ్యచౌదరి కూడా ప్రసంగించారు.

ఈ శీతలకేంద్రానికి చుట్టుపట్ల గ్రామీణుల స్థలాన్ని, రు. 20 వేలు విలువం ఇచ్చారు. ఇది రేపల్లె, తెనాలి తాలూకా పాల ఉత్పత్తి దారులకు ఉపయోగ పడుతుంది. రోజుకు 12వేల లీటర్ల పాలుశీతలం చేయబడుతుంది.

శీ గంటి విశ్వనాథరావుమృతి

అమలాపురం, నవంబరు 13: అంబాజీపేటలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి రిటైరయిన గంటి విశ్వనాథరావు (59) అమలాపురంలో గత శుక్రవారం, మరణించారు. వీరు కొంత కాలం నుంచి అస్వస్థులుగా ఉన్నారు అమలాపురం పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ఉపాధ్యాయులుగా చాలకాలం శ్రీ విశ్వనాథరావు పని చేశారు. వీరికి భార్య, ఒక కుమారుడు సలుగురు కుమార్తెలు కలరు.

భారత్ ప్రయోజనాలకు వీలుగా నేపాల్‌తో వాణిజ్య చర్చలు

లోక్‌సభలో మంత్రి శ్రీ మిశ్రా హామీ

న్యూఢిల్లీ, నవంబరు 13: నేపాల్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకొనడంలో భారత్ ఆర్థిక ప్రయోజనాలకు, భారత్ ఆర్థిక విధానాలకు పనికిలుగ కుండా జాగ్రత్త వహించగలమని విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న లోక్ సభలో చెప్పారు.

భారత్, నేపాల్‌ల మధ్య ఢిల్లీలో అధికారుల స్థాయిలో చర్చలు ప్రారంభం కానున్నవి. భారత్, నేపాల్‌ల మధ్య విషయంలో విభేదాలు వచ్చినది వివరాలు వెల్లడించడానికి మంత్రి నిరాకరించారు.

భారత్, నేపాల్ వాణిజ్య ఒప్పందం గురించిన చర్చలు అనిశ్చితస్థితిలోపడిన విషయమై ఇ. కె. నయనార్ (మార్క్సిస్టు), భూపేష్‌గుప్తా (మితవాద కమ్యూనిస్టు), వాజ్‌పేయ్ (జన సంఘం), రాజేంద్రనాథ్‌బారువా (కొత్త కాంగ్రెసులు) సావధాన తీర్మానం ప్రతిపాదించగా దానిపై సభలో చర్చ జరిగింది.

ఇతర దేశాలతో నేపాల్ వాణిజ్యం చేసుకోకుండా భారత్ ఆటంకాలు కలిగిస్తున్నందున చర్చలు ప్రతిష్టంభనలో పడినట్లు నేపాల్ వాణిజ్యమంత్రి చేసిన ప్రకటనను భారత ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, వివాదగ్రస్తమైన అంశాలలోకి తాను పోదలచలేదని మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చెప్పారు.

భారత వాణిజ్యానికి, ఆర్థిక విధానాలకు హాని కలుగ నంతవరకు ఇతర దేశాలతో నేపాల్ వాణిజ్యం చేసుకొనడానికి భారత్ ఎన్నడూ అభ్యంతర పెట్టలేదని, ఇతర దేశాలతో నేపాల్ వాణిజ్యం లోగడ 20 లక్షలదాలర్లు మాత్రమే వుండేదని, అలాంటిది గత ఏడాదిలో రెండు కోట్లదాలర్లకు పెరిగిందని ఆయన తెలిపారు.

భారత ప్రభుత్వం తన పొరుగు దేశాలతో వివాదాలు పెట్టుకుంటున్నదని శ్రీ నయనార్ చేసిన ఆరోపణను మంత్రి తిరస్కరించారు. బర్మా వాణిజ్య ప్రతినిధివర్గంతో మొన్ననే తాను సంతృప్తి కరమైన సంభాషణలు జరిపానని కూడా ఆయన చెప్పారు.

పొరుగుదేశాలతో మన వాణిజ్యం విస్తరిస్తున్నదని వాణిజ్య మంత్రి చెప్పుతూ, ఇది రేపల్లె, తెనాలి తాలూకా పాల ఉత్పత్తి దారులకు ఉపయోగ పడుతుంది. రోజుకు 12వేల లీటర్ల పాలుశీతలం చేయబడుతుంది.

సంస్థా కాంగ్రెసు నాయకుల వంచన

జనసంఘం విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 13: పార్లమెంటులో జనసంఘం, స్వతంత్రపార్టీలతోకలసి ఐక్య సంఘటనను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదను సంస్థా కాంగ్రెసులోని కొందరు నాయకులు వ్యతిరేకించడాన్ని 'మోసపూరితమైన, పైభరిగా ముగ్గురు జనసంఘం ఎమ్. పి.ల నిన్నటోక్ ప్రకటనలో విమర్శించారు.

వారు కన్వర్‌లాల్‌గుప్తా, శ్రీ చంద్‌గోయల్, జగన్నాథరావ్ జోషీ.

ఉత్తరప్రదేశ్‌లో జనసంఘం, స్వతంత్ర పార్టీలతో కలసి సంయుక్తదళాన్ని ఏర్పాటు చేసుకున్నతర్వాత కూడా జనసంఘం మత తత్వపార్టీ అనే కారణంతో పార్లమెంటులో చేతులు కలపడానికి సంస్థా కాంగ్రెసు నాయకులు వ్యతిరేకించడం 'వంచన కాగలదని వీరు తమ ప్రకటనలో ఖండించారు.

మైసూరుమంత్రులచే టెలిఫోన్‌ల అక్రమ వినియోగం

న్యూఢిల్లీ, నవంబరు 13: మైసూరు మంత్రులు కొందరు అనధికారికంగా టెలిఫోన్‌లు ఉపయోగిస్తున్నారని బెంగుళూరులోని టెలిఫోన్ అధికారులు అనుమానించారు. ఈ విషయాన్ని దీనికి సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది.

సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్న లోక్‌సభలో శ్రీ నంబియార్‌కు లిఖితపూర్వకంగా యిచ్చిన జవాబులో యీ విషయం తెలియ జేశారు.

—:o:—

రష్యా వ్యాపులు పాక్ పత్రికల దురాగ్రహం

న్యూఢిల్లీ, నవంబరు 13: జమ్మూ, కశ్మీర్ భారత్ భూభాగంలోనిది రష్యాలో న్యూస్‌లు ప్రచురించినందుకు పాకిస్తాన్ పత్రికలు సోవియట్ యూనియన్‌ను నిశితంగా విమర్శించాయి.

కరాచీలోని ప్రముఖ ఉర్దూ దినపత్రిక జంగ్ సంపాదకీయంలో రష్యా చర్య తాస్కెంట్ ఒప్పందానికి విరుద్ధమని, పాకిస్తాన్‌పట్ల అమిత్రచర్యలు విమర్శించింది

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 46

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1970 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1st January, 1964 and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 14th December, 1970 (28th December, 1970 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 17 permanent but appointment to be made on temporary basis. Posts at S. Nos. 14, 15, 16, 18 and 19 temporary but likely to become permanent. Posts at S. Nos. 1, 2, 4, 5, 6, 7, 8, 12 and 13 temporary but likely to continue indefinitely. Posts at S. No. 20 temporary but likely to continue. Posts at S. Nos. 3, 9, 10 and 11 temporary.

One post at S. No. 20 and post at S. 18 reserved for Scheduled Castes candidates. One post each at S. Nos. 18 and 20 reserved for Scheduled Tribes candidates.

Post at S. No. 15 reserved for Scheduled Tribes candidates, who alone need apply.

1. One Associate Professor of Microbiology, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists' Grade of Central Health Service. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 per month and a special pay of Rs. 200 per month. Age 45 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate degree qualifications in Microbiology, e.g. M.D., M.Sc., Ph.D. or equivalent. (iii) At least five years' experience as Reader/Assistant Professor in Microbiology in a medical college/teaching institution after the requisite post-graduate qualifications.

2. One Associate Professor of Pathology, Specialists' Grade of Central Health Service, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Pay same as in item 1 above. Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in item 1 above. (ii) Post-graduate degree qualifications in Pathology, i.e. M.D. (Path), M.D. (Path & Bact), M.Sc. (Path & Bact), M.Sc. (Path), D.Sc. (Path & Bact), Ph.D. (Path & Bact), D.Sc. (Path & Bact) or equivalent. (iii) At least five years' experience as Reader/Assistant Professor in Pathology in a medical college/teaching institution after the requisite post-graduate qualifications.

3. One Associate Professor of Pharmacology, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists' Grade of Central Health Service. Pay same as in item 1 above. Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in item 1 above. (ii) Post-graduate degree qualifications in Pharmacology, e.g. Ph.D., M.Sc., D.Sc., M.D. or equivalent. (iii) At least five years' experience as Reader/Assistant Professor in Pharmacology in a medical college/teaching institution after the requisite post-graduate qualifications.

4. (a) One Assistant Professor of Forensic Medicine, Goa Medical College, Panaji, and (b) One Associate Professor of Forensic Medicine, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists' Grade of Central Health Service. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 per month and a special pay of Rs. 100 per month for post (a) and Rs. 200 per month for post (b). Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in item 1 above. (ii) Post-graduate degree qualifications in Forensic Medicine or Pathology, e.g. M.D. (Forensic Med.), M.R.C.P.

ప్రభుత్వ అవార్డులు నిషేధించే బిల్లు

లోక్‌సభలో కృపలానిప్రతిపాదన: అవార్డులు, బిరుదులు రాజ్యాంగ విరుద్ధమని విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 13: రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగాను, ఇతర సందర్భాలలోను ఇచ్చే అవార్డులను నిషేధించాలని కోరుతూ శ్రీ జె. బి. కృపలాని నిన్న లోక్‌సభలో ఒక బిల్లు ప్రతిపాదించారు.

ఈ నిరంగా అవార్డులు యివ్వడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్య విరుద్ధమని, సోషలిజానికి వ్యతిరేకమని శ్రీ కృపలానీ పేర్కొన్నారు. అవార్డుల పద్ధతి పౌరుల సమానత్వ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నదని, ప్రజలను అనీతి పరులుగా చేస్తున్నదని అవార్డులు ఇచ్చేవారిని, పుచ్చుకునేవారిని కించపరుస్తున్నదని ఆయన అన్నారు.

ఈ ఆనికార బిల్లును శ్రీ దేవవ్రతబారువా (కొత్త కాంగ్రెసు) సమర్థించారు. బిల్లుపై 15 రోజుల తర్వాత చర్చ జరుగుతుంది.

ప్రభుత్వం సైనిక అవార్డునుగాని, ఇతర అవార్డులనుగాని ఎవరికీ యివ్వరాదని, ఇది రాజ్యాంగానికి విరుద్ధమని శ్రీ కృపలాని పేర్కొన్నారు.

అధికారంలోవున్న రాజకీయ పార్టీలు తమ అధికారాన్ని పటిష్టం చేసుకునేందుకు ప్రజలను మభ్యపెట్టి, అవార్డులు యివ్వడం ద్వారా అవినీతికి గురి చేయకుండా వుండేందుకు రాజ్యాంగంలో ఒక అధికరణాన్ని చేర్చినట్లు సర్దార్‌పటేల్ లోగడ రాజ్యాంగ పరిషత్తులో చెప్పారని, భారత్‌లో కొందరికి బిరుదులు ఇవ్వడం ద్వారానే బ్రిటిషోళ్లు లోగడ తమ అధికారాన్ని సుస్థిరం చేసుకున్నారని శ్రీ కృపలానీ పేర్కొన్నారు.

మద్యనిషేధం ప్రభుత్వ విధానమైనప్పటికీ త్రాగుబోతులకు, దేశం సోషలిజాన్ని చేపట్టినప్పటికీ పెట్టుబడిదారులకు, గాంధి మహాత్ముని దూషించిన కరాకారునికి ఈ అవార్డులు ఇవ్వడం జరుగుతున్నదని ఆయన విమర్శించారు.

కళల విషయంలో ప్రభుత్వం నరిఅయిన నిర్ణేతకాజాలదని, సక్రమంగా ఏర్పాటు చేయబడిన ఒక సంఘం చేసిన సిఫారసును ప్రభుత్వం త్రోసిపుచ్చి ఫాల్కే అవార్డును దేవికా రాణికి ఎలా ఇచ్చారని కృపలాని ప్రశ్నించారు.

భారతరత్న బిరుదును స్వీకరించడానికి శ్రీ రాజేంద్రప్రసాద్ మొదట అంగీకరించలేదని ఆయన తెలిపారు.

శ్రీ దేవవ్రతబారువా కొత్త కాంగ్రెసు మాట్లాడుతూ, ఈ అవార్డులు, బిరుదులు భారత సంప్రదాయాలకు విరుద్ధమని, రాజుల బిరుదులను, భరణాలను రద్దుచేసిన ఈకాలంలో ఇలాంటి బిరుదులు అనుచితమని అన్నారు.



ఐక్యరాజ్యసమితిలో పెకింగ్ సభ్యత్వం

అమెరికా వైఖరిలో మార్పు వచ్చిన సూచన

సమితి కార్యాలయం, నవంబర్ 13:

ఐక్యరాజ్య సమితిలో కొమింగ్‌టాంగ్ చైనా సభ్యత్వాన్ని రద్దుచేసి కమ్యూనిస్టు చైనాకు స్థానంయివ్వాలన్న 18 దేశాల తీర్మానంపై నిన్న జరిగిన చర్చలో అమెరికా ప్రతినిధి చేసిన ప్రసంగం చూస్తే, ప్రపంచ సంస్థలో కమ్యూనిస్టు చైనాకు స్థానం యివ్వరాదన్న తన స్పష్టమైన విధానాన్ని అమెరికా మార్చుకున్నటు కనిపించింది.

సమితిలో చైనాను చేర్చుకొనే సమస్య ముఖ్యమైనది కాబట్టి దీనిని ఆమోదించటానికి మూడింట రెండు వంతుల మెజారిటీ పద్ధతి అమలు జరుపాలన్న మరో తీర్మానాన్ని సర్వప్రతినిధుల సభలో అమెరికాతో సహా 18 దేశాలుప్రతిపాదించాయి.

అమెరికా ప్రతినిధి క్రిస్టోఫర్ ఫిలిప్స్ సర్వప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు చైనాపై ఎటువంటి ఆరోపణలు చేయలేదు. కాగా సమితిలో కొమింగ్‌టాంగ్ చైనాకు స్థానం వుండి తీరాలని గట్టిగా చెప్పారు.

ఆయన ప్రసంగాన్ని పరిశీలిస్తే సమితిలో కమ్యూనిస్టు చైనాకు, కొమింగ్‌టాంగ్ చైనాకు కూడ స్థానం ఇవ్వాలని అమెరికా కోరుతున్నట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు.

చైనాను చేర్చుకొనటంపై 18 రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చను అల్బేనియా ప్రారంభించింది. కమ్యూనిస్టు చైనాకు ప్రపంచ సంస్థలో స్థానం ఇవ్వాలని అల్బేనియా ప్రతినిధి వాదించారు. ఆయన తరువాత సిలిప్పీన్స్ ప్రతినిధి, ఆ తరువాత కొమింగ్‌టాంగ్ ప్రతినిధి ప్రసంగించారు. వీరిలో ఎవరూ కొత్త విషయాలను చెప్పలేదు.

ఇదివరలో కొమింగ్‌టాంగ్ చైనాతో బాటుగా అమెరికాగూడా కమ్యూనిస్టు చైనాను సమితిసభలో తీవ్రంగా విమర్శిస్తూ వుండేది. నిన్నమటుకు అమెరికా ప్రతినిధి కమ్యూనిస్టు చైనాను విమర్శించకపోగా అతి ప్రాచీన నాగరికతచాయలలో నివసించే ప్రసిద్ధమైన చైనీయుల పరిశ్రమ, శక్తి సామర్థ్యాలు అందరికీ బాగుగా తెలిసినవే అని మెచ్చుకున్నారు.

20 సంవత్సరాలుగా కమ్యూనిస్టు చైనాను సమితిలో చేర్చుకొనరాదని అమెరికా గట్టిగా వాదిస్తూ వచ్చిన సంగతిని శ్రీ ఫిలిప్స్ పరిచారా అన్నట్లుగా నిన్న ఆయన ప్రసంగం కొనసాగింది.

ప్రపంచ సంస్థలో కమ్యూనిస్టు చైనా చేరి సక్రమ మార్గంలో కృషి చేయాలనీ, అన్ని దేశాలతో బాటుగా అమెరికాకూడా వాంఛిస్తున్నదనీ, అయితే కొమింగ్‌టాంగ్ చైనాను బహిష్కరించి కమ్యూనిస్టు చైనాను చేర్చుకొనటం తగదనీ ఆయన అన్నారు.

కమ్యూనిస్టు చైనా, కొమింగ్‌టాంగ్ చైనాలు రెండూసభ్యులుగావుండాలని అమెరికా భావిస్తున్నట్లు అమెరికా వర్గాల వారు సూచిస్తున్నారు.

అయితే అమెరికా ఇటువంటి వైఖరిని అవలంబించటం ఇదే మొదటిసారి కాదు. 1965 లో పెకింగ్‌ను చేర్చుకొనే సమస్యపై వోటింగ్ జరుగగా అనుకూలంగా 45 వోట్లు, ప్రతికూలంగా 45 వోట్లు వచ్చిన సమయంలో అమెరికా ప్రతినిధి శ్రీ గోల్డ్‌బర్గ్ ప్రసంగిస్తూ, సమితిలో కమ్యూనిస్టు చైనా, కొమింగ్‌టాంగ్ చైనాలు రెండిటినీ చేర్చుకొనాలని వాదించారు.

అయితే అమెరికా చేసిన ఈ సూచనలను నిన్న పాకిస్తాన్‌తో సహా పలుదేశాలు తిరస్కరించాయి. ప్రపంచ సంస్థలో తైవాన్‌ను వుంచటం వలన పెకింగ్‌ను చేర్చుకొనటం ఇంకా క్లిష్టతరం కాగలదని ఈ దేశాలు వాదిస్తున్నాయి.

అమెరికా ప్రతినిధి చేసిన ఈ ప్రసంగం చైనాకు గాని, ఆ దేశం మిత్రులకుగాని హర్షనీయం కాలేదు. కాగా కొమింగ్‌టాంగ్ చైనాకు అమెరికా ప్రతినిధి ప్రసంగం కంటకప్రాయంగా తయారైంది.

చైనా అంటే తమ దేశమే అని కమ్యూనిస్టు చైనా గట్టిగా చెబుతున్నట్లే, చైనా అంటే తమ దేశమేనని కొమింగ్‌టాంగ్ చైనా గూడా ఘంటాపదంగా చెబుతున్నది.

సమితిలో ప్రతిపాదింపబడిన 18 దేశాల తీర్మానాన్ని తిరస్కరించమని తమ ప్రసంగంలో అమెరికా ప్రతినిధి శ్రీ ఫిలిప్స్ కోరారు.

కొమింగ్‌టాంగ్ చైనాను బహిష్కరించాలన్న భాగాన్ని తీసివేయవలసిందిగా తీర్మాన ప్రతిపాదకులను ఒప్పించటానికి చేసిన ఫలితాలు ఫలించలేదు.

గుంటూరు బాస్కెట్ బాల్ జట్టు రాష్ట్ర బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్

గుంటూరు హిందూ కళాశాల జట్టు తైవరం

గుంటూరు, నవంబరు 13: ధవళేశ్వరంలో ఇటీవల జరిగిన ఆంధ్ర రాష్ట్ర బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఫైనల్స్‌లో గుంటూరు హిందూ కళాశాల జట్టు, ఎ. ఎ. ఎ. గుంటూరు జట్టును 55—51 స్కోరు తేడాతో వోడించింది.

గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ఛాంపియన్లు అయిన ఎ ఎ ఎ జట్టు ఆట ప్రథమార్థంలో పైచేయిలో ఉన్నారు ఆట ప్రథమార్థం ముగిసే వేళకు ఎ ఎ ఎ జట్టు స్కోరు 27 కాగా, హిందూ కళాశాల స్కోరు 21 ద్వితీయార్థంలో రెండుజట్లు అర్ధ్ధ తంగా ఆడి ఒకరిపై ఒకరు ఆధిక్యతనంపాదించడానికి తీవ్రంగా కృషి చేసినవి చివరకు హిందూ కళాశాల జట్టు ఎ ఎ ఎపై — 55—51 స్కోరుతో గెలుపొందినది. హిందూ కళాశాల జట్టులోని పి శ్రీనివాసమూర్తి, టి సత్యనారాయణ, మదన్‌మోహన్ ఎక్కువ స్కోరు సాధించారు. ఎ ఎ ఎ. జట్టులో డి. వెంకటేశ్వర్లు, హెచ్. సోమయ్య, సి. వి కోటేశ్వరరావు బాగా ఆడారు.

—o:o—

న్యూఢిల్లీ, నవంబరు 13: పులులను కాల్చి చంపడంపై అయిదు సంవత్సరాలపాటు నిషేధం విధించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది.

ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ షిండే నిన్న లోక్‌సభలో ఈ విషయం తెలియజేస్తూ, దేశంలో పులుల జనాభా తగ్గిపోతున్నదని పేర్కొన్నారు. ఈ సంతతి త్వరలోనే ఉపఖండంలో అంతమై పోవచ్చునని ప్రకృతి శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారని ఆయన అన్నారు.

పన్నుల సవరణబిల్లుకు తోపు భయాయిష్టం

లోక్‌సభలో ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 13: సంయుక్త పరిశీలక సంఘం నివేదించిన రూపంలో పన్నుల సవరణ బిల్లు పై నిన్న లోకసభలో రెండవ రోజు చర్చ జరిగినప్పుడు ప్రభుత్వం అసుసరించే పన్నుల విధానాన్ని ఒప్పులు నిశితంగా విమర్శించారు. చర్చ ఇంకా పూర్తిగా కాలేదు.

జీవోర్‌కు చెందిన సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ శివచంద్ర జా ప్రసంగిస్తూ, ఆదాయంపై పరిమితిని విధించకపోతే పన్నుల ఎగవేత జరుగుతునే వుంటుందని అన్నారు.

దేశీ సాంకేతిక నిపుణులకు, మిషీ కుటులో బాలకు ఉదారంగా మినహాయింపులు ఇవ్వటాన్ని ఆయన వ్యతిరేకించారు.

ఈ బిల్లువలన పన్నుల విధాన సరళం కాక సరిగా పన్నులు వసూలు చేసే అధికారులకు తికమక పెట్టుతుందని ఢిల్లీకి చెందిన జన సంఘ సభ్యుడు శ్రీ కన్వర్‌లాల్ గుప్త అన్నారు. పన్నుల నిబంధనలను పదే పదే మార్చటం మంచిదికాదని ఆయన హెచ్చరించారు. విదేశీ నిపుణులకు మినహాయింపులు ఇవ్వటాన్ని ఆయన గూడా వ్యతిరేకించారు.

ఒరిస్సాకు చెందిన కొత్త కాంగ్రెసుసభ్యుడు శ్రీ పి. పాణిగ్రాహి బిల్లును సమర్థిస్తూ ప్రసంగించారు. భారత దేశంలో ఆదాయపు పన్ను చట్టంలో ఇది ఒకమైలు రాయి అని ఆయన అభివర్ణించారు. ఈ బిల్లు ఆమోదింపబడిన తరువాత మరో కొంతకాలంపాటు ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించవలసిన పని వుండదని ఆయన అభిప్రాయపడ్డారు.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎస్. కె. సోనావీ ప్రసంగిస్తూ, ఈ బిల్లు మైలురాయి కాదనీ, ఆదాయంపన్ను చదివుదారుల మెడకు బందరాయి వంటిదనీ అభివర్ణించారు. పారిశ్రామిక వేత్తలకు ఈ బిల్లు ఎటువంటి సౌకర్యాలు చూపలేదని గూడా ఆయన విమర్శించారు.

భారత దేశంలో మొదటి గంధక ఆమ్లపు కర్మాగారము

బొంబాయి, నవంబరు 13: గుజరాత్ రాష్ట్ర రసాయనికపు ఎరువుల ఫాక్టరీకి కావలసియున్న సల్ఫ్యూరిక్ ఆసిడ్, శుద్ధియం లను తయారు చేసేందుకు లార్సన్ అండ్ టుబ్రో కంపెనీని కోరడం జరిగింది. లార్సన్ అండ్ టుబ్రో కంపెనీ పశ్చిమ జర్మనీ కెమి బాల్ జి. ఎం. బి. హెచ్. వారి సహకారంతో తమ పొత్తై నర్కుప్పడ్డ నెంకోల్పే యీ క్రొత్త ప్రాజెక్టు భారత దేశంలో మొట్ట మొదటిది అవుతుంది.

ఇక్కడ రోజుకు 220 టన్నుల కెపాసిటీగల ఆసిడ్ తయారవగలదు. ఫ్యాక్టరీ నిర్మాణ బాధ్యతలే కాకుండా యింకా యితర సివిల్ వర్కుస్ తదితర నిర్మాణ కార్యక్రమములకు కూడా లార్సన్ అండ్ టుబ్రో కంపెనీ స్వయంగా పూనుకొంది.

ఈ ప్లాంటు 85 టన్నుల సల్ఫర్ డయాక్సైడు, 35 టన్నుల యూరియం ఉత్పత్తి చేస్తుంది. ఈ రెండు కూడా నైలాన్ పరిశ్రమలో ఉపయోగించే కాప్రో లాక్టమ్ అనబడే పదార్థమును తయారు చేయడానికి ఉపయోగపడగలవు.

ప్రస్తుతం కాప్రోలాక్టమ్‌ను మనము విదేశాల నుండి దిగుమతి చేసుకొంటున్నాము. గుజరాత్ రాష్ట్ర ఎరువుల కర్మాగారంలో 20000 కెపాసిటీతో తయారయ్యే కాప్రోలాక్టమ్, యితర ఉప ఉత్పత్తులు సంవత్సరమునకు ఎనిమిది కోట్ల రూపాయల వరకు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయగలరు. బరోడా లోని గుజరాత్ రాష్ట్ర ఎరువుల కర్మాగారం మొక్క ప్రాథమిక నిర్మాణ బాధ్యతలను, యంత్రములు, విద్యుత్, పైపులు వగైరా నెలకొల్పే కార్యక్రమాన్ని లోగడ లార్సన్ అండ్ టుబ్రో కంపెనీయే నిర్వహించియున్నది.

శాస్త్రితో తాష్కెంట్ వెళ్ళిన అధికారుల ప్రకటన మార్చలేదు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13: స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రితో తాష్కెంట్ వెళ్లిన ఉద్యోగులు లోగడ చేసిన ప్రకటనలను ప్రభుత్వం రికార్డులలో మార్చుచేసిందన్న ఆరోపణను నిన్న లోక్‌సభలో దేశీయాంగ సహాయ మంత్రి శ్రీ రామ్ నివాస్ మీర్దా గట్టిగా తిరస్కరించారు.

లాల్‌బహదూర్ శాస్త్రి మృతితో దారితీసిన పరిస్థితులను గూర్చి త్వరలో ప్రభుత్వం ఒక సమగ్రమైన ప్రకటన చేయగలదని గూడా శ్రీ మీర్దా ప్రకటించారు.

లాల్‌బహదూర్‌శాస్త్రితోబాటు తాష్కెంటు వెళ్లిన అధికారులుచేసిన ప్రకటనలను ప్రభుత్వం మార్చివేసినట్లు ప్రకాశ్‌వీర్‌శాస్త్రి బి. కె. డి. ఆరోపించారు.

ఆయనను జనసంఘ సభ్యులు శ్రీయుతులు మదోక్, కన్వర్‌లాల్ గుప్త, శ్రీ చందిగోయల్‌లు సమర్థించారు. బహిరంగ సభలో విచారణ జరిపివేసిన లాల్‌బహదూర్ శాస్త్రి మృతిపై ఏర్పడిన అనుమానాలు తొలగిపోవని వారు అన్నారు.

ఇటువంటి ఆరోపణలు, శాస్త్రి మృతిపై నివారణ జరుపాలని పట్టుబట్టటం అంత రాజకీయపుపెత్తనం లని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇసెక్ ఫాంట్లీ అన్నారు.

31 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము. హైదరాబాద్ (ఏ. పి.)

తేదీ 1971 జనవరి 1 నుండి
తేదీ 1971 ఫిబ్రవరి 10 వరకు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రభుత్వ పోషకత్వమున జరుపబడుచున్నది.

హైదరాబాద్‌నందు ప్రతి యేటా నడపబడుచున్న బ్రహ్మాండమైన బహుళార సాధక ప్రదర్శనము.

పారిశ్రామికులకు మరియు వర్తకులకు మంచి అవకాశము. ఈ ప్రదర్శనమును 20 లక్షల ప్రేక్షకులు దర్శించగలరు. కొట్లకుపైగా అమ్మకం మొత్తం రాగలదు.

స్టాల్సుకొరకు దరఖాస్తుచేయు ఆఖరు తేదీ: 30 నవంబరు 1970.

ప్రాస్పెక్టస్‌కు సంప్రదించగోరదమైనది:
ది జనరల్ శ్రద్ధటరీ,
ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్,
ముఖరం జాహి రోడ్, హైదరాబాద్

ఫోన్స్: 41553 & 42015 తంతి: "EXHIBITION"

గమనిక: ఈ ఎగ్జిబిషన్ కమిటీ తేదీ 25 నవంబరు 1970 నుండి 25 డిశంబరు 1970 వరకు వరంగల నందును, తేదీ 1971 ఫిబ్రవరి 15 నుండి మార్చి 15 వరకు సికింద్రాబాద్‌నందును, తేదీ 1971 ఫిబ్రవరి 15 నుండి మార్చి 15 వరకు నిజామాబాద్‌నందును ప్రదర్శనములు నడుపుటకు ఎగ్జిబిషన్ కమిటీవారు తీర్మానించియున్నారు. వివరములను ఎగ్జిబిషన్ సొసైటీఆఫీసు వారితో సంప్రదించగోరదమైనది.

శ్రీ వెంకటేశ్వర టాకీస్ - బిక్కవోలు



జిల్లా కలెక్టర్: శ్రీ యల్. మాల్‌కొండయ్యగారు బిక్కవోలులో మా కొత్త సినిమాహాలు శ్రీ వెంకటేశ్వర టాకీస్‌కు ది. 1.11 1970 తేదీన ప్రారంభోత్సవముచేసి ఎదర్భములో వ్యాయాంగావిచ్చేసి మరియు శుభాకాంక్షలు పంపించిన బంధు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు యివే మా కృతజ్ఞతాభివందనములు

ఇట్లు,
అంబటి వెంకట్రాయుడు యామసాని సుబ్బారావు
మేనేజింగ్ పార్టనర్స్, శ్రీ వెంకటేశ్వర టాకీస్. బిక్కవోలు.

విజయవంతముగా నడుచుచున్న

4 వ వారం

శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్
రాధా రాణి
దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్ సంగీతం: ఎ. పూర్ణచంద్రరావు నిర్మాత: ఎ. శేషగిరిరావు

"దక్షిణాఫ్రికాకు సమితిలో పాల్గొనే అర్హత లేదు"

యోగ్యతాపత్రాల స్వీకారసంఘంలో ఆఫ్రికా రాజ్యాల పట్టుదల: ఆసియాదేశాలమద్దతు

సమితి —న్యూయార్క్— నవంబర్ 13: సమితి సర్వసభ్య సమావేశానికి హాజరయిన దక్షిణాఫ్రికా ప్రాతినిధ్యం యిక ముందు సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనే అర్హత కోల్పోయినట్లుగా భావించటానికి ఆఫ్రికా రాజ్యాలు నిర్ణయించుకున్నాయి. తనంతట తానుగా దక్షిణాఫ్రికా ప్రాతినిధ్యం సమితి సర్వసభ్య సమావేశం నుంచి వెనక్కి వెళ్లిపోవాలని ఆఫ్రికా రాజ్యాలు పట్టుబడుతున్నాయి. పాశ్చాత్య రాజ్యాలు సమితి న్యాయ సలహా మండలి కూడా ఆఫ్రికా రాజ్యాలకు ఈ చర్యపై పట్టుదల వద్దని సలహా యిచ్చిన ఏ మాట కూడా ఆఫ్రికా రాజ్యాలు వాటి పట్టుదలను సడలించలేదు.

25 వ సమితి సమావేశాలకు హాజరవుతున్న ప్రతినిధి బృందాల యోగ్యతలను పరిశీలించే సంఘంవారు సమావేశమై ఒక్కొక్క దేశాన్ని వారి బృందాన్ని గుర్తించుతున్నప్పుడు, ఆఫ్రికా రాజ్యాలు దక్షిణాఫ్రికాకు సమితిలో పాల్గొనే యోగ్యత లేదని దానిని గుర్తించ వీలులేదని పట్టుబట్టాయి. ఈ విషయంపై వెంటనే పాశ్చాత్యరాజ్యాలకు ఆగ్రహం కలిగింది. కాని భారతదేశం సహా అనేక ఆసియా రాజ్యాలు యీ ప్రతిపాదనకు మద్దతు యిచ్చాయి. ఆరుగంటలపేపు వాగ్వివాదం అయిన తరువాత ఈ విషయంపై వోటింగు ద్వారా నిర్ణయం శుక్రవారం నాడు తీసుకోవాలని అంగీకరించటం జరిగింది. సమితి ప్రణాళికను పదే పదే దక్షిణాఫ్రికా అతిక్రమించిందని నిర్ణ నిచక్షణా విధానాన్ని అమలుచేసిందని ఆఫ్రికా రాజ్యాలు దక్షిణాఫ్రికాను బహిష్కరించాలని చేస్తున్న ప్రతిపాదన కేవలం రాజకీయ మైనదని, భారత్ పేర్కొన్నది.

పాశ్చాత్య రాజ్యాలకు అనుకోకుండా సౌదీ అరేబియానుంచి మద్దతు లభించింది.

భారత్ తరపున శ్రీ సమర్ సేన్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా యోగ్యతా పత్రాలను సాంకేతికమైన రీతిలో తిరస్కరించాలి అంటూ ఆఫ్రికా రాజ్యాలు ప్రతిపాదించటం లేదు. ఆఫ్రికా రాజ్యాల అర్హతను తొలగించాలని కోరటం కేవలం రాజకీయ ప్రతిపాదన. దక్షిణాఫ్రికా చేస్తున్న పనులపట్ల విపరీతమను ప్రదర్శించాలని మాత్రమే,

దక్షిణాఫ్రికా అర్హతపై నిర్ణయం వోటింగు ద్వారా తీసుకోవాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు,

మీరు విశ్వసించ తగినది
స్టేన్స్‌టైర్



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226